# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : శనివారం, 22 జూన్ 2024

సంపుటి: 14, సంచిక: 78, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## స్పీకర్‌గా అయ్యన్న పాత్రుడు

**ఒకే ఒక నామినేషన్ రావడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది**



**అమరావతి జూన్ 21(నిఘా న్యూస్):** ఏపీ అసెంబ్లీ స్పీకర్‌గా అయ్యన్న పాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్పీకర్ పదవి కోసం ఒకే ఒక నామినేషన్ రావడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. తెదేపాలో సీనియర్ నేతగా కొనసాగుతున్న అయ్యన్న, కూటమి ఎమ్మెల్యేల్లో అత్యంత సీనియర్ నేత. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ *మిగతా2లో..*

## మాజీ మంత్రికి కటకటాలు తప్పవు

**దేవుడి మాన్యాలు కబ్జా చేసిన వారికి శిక్ష తప్పదు**

**ఎంపీ మల్లు రవి,ఎమ్మెల్యే మేఘారెడ్డి**



**పెబ్బేరు జూన్21 (నిఘా న్యూస్):** రాష్ట్రస్థాయిలో ఎమ్మెల్యే జాతీయస్థాయిలో ఎంపీగా నేను వనపర్తి నియోజక వర్గాన్ని అభివృద్ధి *మిగతా2లో..*

# రుణమాఫీకి... లైన్ క్లియర్

- మంత్రివర్గ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం
- 2018 డిసెంబరు 11 కటాఫ్ తేదీగా నిర్ణయం
- 2018 డిసెంబరు 12 నుంచి
- 2023 డిసెంబరు 9 వరకు పరిగణన
- ఇచ్చిన హామీ మేరకు 2లక్షల రుణమాఫీ
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



*హైదరాబాద్ జూన్ 21(నిఘా న్యూస్):* తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు 2లక్షల వరకు రుణమాఫీ చేయాలని నిర్ణయించింది. ఏకమొత్తంలో రణమాఫీ చేయడంతో పాటు, విధివిధానాలను రూపొందించనుంది. ఈ క్రమంలో రుణాల మాఫీకి మంత్రివర్గం ఆమోదం ఇచ్చింది. రుణమాఫీకి కటాఫ్ నిర్ణయించింది. డిసెంబర్ 9వ తేదీని రుణమాఫీ కటాఫ్ తేదీగా ఏకగ్రీవ తీర్మానం చేసింది రాష్ట్ర కేబినెట్ *మిగతా2లో..*




## జగన్ వెకిలి నవ్వులకు... చంద్రబాబు సమాధానం

- నెరవేరిన చంద్రబాబు శపథం
- సీఎంగానే సభలోకి అడుగుపెట్టిన బాబు
- బ్యాక్ గేట్ నుండి అసెంబ్లీలోకి ప్రవేశించిన జగన్
- శాసనసభ్యులుగా ప్రమాణం చేసిన ఏపీ అసెంబ్లీ ఎమ్మెల్యేలు





*అమరావతి జూన్ 21(నిఘా న్యూస్):* చంద్రబాబు చేసిన ప్రతినను నిలబెట్టుకున్నారు. అయిదేళ్ల క్రితం 23 స్థానాలకే పరిమితమైన స్థాయి నుంచి.. అసెంబ్లీలో వ్యక్తిత్వ హననం, తన కుటుంబ సభ్యులకు జరిగిన అవమానం, అధికార పక్ష సభ్యుల వ్యక్తిగత ధూషణల నేపథ్యంలో ఇది గౌరవ సభ కాదు, కౌరవ సభ, తిరిగి ఈ సభకు ముఖ్యమంత్రిగానే వస్తానని సవాలు చేసిన చంద్రబాబు రెండున్నరేళ్లు *మిగతా2లో..*

## సింగరేణి బతకాలంటే కొత్త...

# గనులు కేటాయించాలి

**తెలంగాణ బిడ్డగా అది తన బాధ్యత: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**




- హైదరాబాద్‌లో బొగ్గుగనుల వేలం ప్రారంభం
- పరిగణలోకి డిప్యూటీ సీఎం భట్టి చెప్పిన అంశాలు
- సుప్రీమ్ మార్గదర్శకాల ప్రకారమే బొగ్గు గనుల వేలం
- ఒడిశాలోని నైని బ్లాక్‌లో సింగరేణికి లాభం వచ్చే విధంగా ప్రొడక్షన్
- గత ప్రభుత్వ విధానాల వల్ల సింగరేణి నష్టాల్లోకి వెళ్లింది
- బిడ్డర్స్‌కు అన్ని విధాలా సహాయ సహకారాలు : కిషన్ రెడ్డి

**2015లో కొత్త చట్టం వల్ల సింగరేణి తనకు ఉన్న అర్హతలను కోల్పోయింది : భట్టి**

**హైదరాబాద్ జూన్ 21(నిఘా న్యూస్):** సింగరేణి సంస్థకు నష్టం వాటిల్లకుండా చూస్తానని, తెలంగాణ బిడ్డగా అది తన బాధ్యత అని కేంద్ర గనులశాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో బొగ్గుగనుల వేలాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పిన అంశాలను పరిశీలిస్తామని, సింగరేణి ఉద్యోగులు, కార్మికులకు నష్టం రాకుండా చూస్తానని అన్నారు. ఆదాయం కోసమే బొగ్గుగనుల వేలం వేయడం లేదని, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను దృష్టిలో పెట్టుకొని చేపట్టామని కిషన్ రెడ్డి చెప్పారు. ఒడిశాలోని నైని బ్లాక్‌లో సింగరేణికి లాభం వచ్చే విధంగా ప్రొడక్షన్ స్టార్ట్ చేస్తామని అన్నారు. దీనిపై త్వరలోనే ఒడిస్సా, తెలంగాణ ప్రభుత్వాలతో మాట్లాడతామని కిషన్ రెడ్డి తెలిపారు. సింగరేణి కాలరీస్ లో కేంద్ర ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉందని చెప్పారు. సింగరేణిని కాపాడుకునే బాధ్యత కేంద్రంపైనా ఉందని చెప్పారు. గత ప్రభుత్వ విధానాల వల్ల సింగరేణి నష్టాల్లోకి వెళ్లిందని అన్నారు. కమర్షియల్ మైన్ యాక్షన్ పారదర్శకంగా జరుగుతుందని, బిడ్డర్స్ కు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. పదేండ్ల క్రితం పరిశ్రమలకు పవర్ హాలీడే ఇవ్వాల్సిన *మిగతా2లో..*






## మనసు శరీరాన్ని కలిపే ప్రక్రియనే యోగ

- రాష్ట్రంలో ఘనంగా యోగా వేడుకలు
- నిజాం కాలేజీ గ్రౌండ్స్‌లో పాల్గొన్న కిషన్ రెడ్డి

02





## అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

- సభ్యులతో ప్రమాణం చేయించిన ప్రోటెం స్పీకర్
- లితొలుత చంద్రబాబు, తరవాత పవన్ కళ్యాణ్ ప్రమాణం

02

## ఎమ్మెల్యే గూడెం అక్రమాలు...
# 300 కోట్లకు పైనే: ఇడి

**మైనింగ్ పేరుతో పెద్ద ఎత్తున ఎమ్మెల్యే దోపిడీ**

- బినామీల పేర్లతో లావాదేవీలను గుర్తించాం
- బ్యాంక్ లాకర్స్‌ని ఇంకా తెరవాల్సి ఉంది





**హైదరాబాద్ జూన్ 21(నిఘా న్యూస్):** మైనింగ్ పేరుతో బీఆర్ఎస్ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అక్రమాలకు పాల్పడ్డారని ఈడీ స్పష్టం చేసింది. గత రెండు రోజులుగా సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో ఉన్న ఎమ్మెల్యే ఇల్లు *మిగతా2లో..*

# కాశ్మీర్‌లో త్వరలో ఎన్నికలు

**సుస్థిర ప్రభుత్వానికే దేశ ప్రజల ఓటు**

**అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాని**





**శ్రీనగర్,జూన్ 21 (నిఘా న్యూస్):** 'సుస్థిరత'కే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు పెద్దపీట వేశారని, సుస్థిరతను కోరుకుంటున్నామనే సందేశాన్ని ఎన్నికలు ఫలితాలు చాటిచెప్పాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలోకి రావడాన్ని ప్రస్తావిస్తూ, సుస్థిర ప్రభుత్వమనే కొత్త శకంలోకి దేశం అడుగుపెట్టిందన్నారు. జమ్మూ కశ్మీర్‌కు త్వరలోనే తిరిగి రాష్ట్ర హెూదా కలిగించున్నామనే సంకేతాలిస్తూ, అసెంబ్లీ ఎన్నికల ద్వారా కశ్మీర్‌లో *మిగతా2లో..*

## నిధుల మళ్లింపుపై పవన్ ఆగ్రహం

- సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు
- అసెంబ్లీ కమిటీ హాల్‌లో పవన్ సమీక్ష



*అమరావతి జూన్ 21(నిఘా న్యూస్):* రాష్ట్ర వ్యాప్తంగా సీజనల్ వ్యాధుల కట్టడిపై అసెంబ్లీ కమిటీ హాల్‌లో సవిరీక్ష నిర్వహించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశ్నలతో అధికారులను ఉక్కిరిబిక్కిరి చేశారు. ఈ సమావేశానికి వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్, పురపాలకశాఖ మంత్రి నారాయణ, సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్, పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు తదితరులు హాజరయ్యారు. 15వ ఆర్థిక సంఘం నిధుల మళ్లింపు వ్యవహారంపై *మిగతా2లో..*

# బిఆర్ఎస్ నుండి... పోచారం కూడా పోయిండు

- గతంలో బంగారు తెలంగాణ, నేడు తెలంగాణ పునర్నిర్మాణం నినాదంతో పార్టీలు మారుతున్న నేతలు
- నా జీవితంలో రాజకీయంగా ఆశించేది ఏం లేదు
- రైతులతో పాటు వ్యవసాయం బాగుండాలి
- పోచారం ఇంటికి వెళ్లిన ముఖ్యమంత్రి
- కాంగ్రెస్‌లో చేరిన తండ్రి కొడుకులు



*హైదరాబాద్ జూన్ 21(నిఘా న్యూస్):* భారాసకు భారీ షాక్ తగిలింది. తెలంగాణ మాజీ స్పీకర్, భారాస బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్ రెడ్డి ఆయనకు *మిగతా2లో..*

## మార్గదర్శకుడు ఆచార్య జయశంకర్

**ఆయన స్ఫూర్తితోనే మరింత ముందుకు**

**నివాళులు అర్పించిన సీఎం రేవంత్ తదితరులు**

**హైదరాబాద్ జూన్ 21(నిఘా న్యూస్):** తెలంగాణ కోసం జరిగిన మహెూద్యమంలో ఆచార్య జయశంకర్ ఆద్యంతం అందరికీ స్ఫూర్తిగా నిలిచారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఆశలే శ్వాసగా ఆయన జీవితం గడిపారని అన్నారు. జయశంకర్ *మిగతా2లో..*



## స్పీకర్‌గా అయ్యన్న పాత్రుడు

(మొదటిపేజీ తరువాయి)

పెట్టిన ఏడాది 1983లో తొలిసారి నర్సీపట్నం నుంచి విజయం సాధించారు. ఇప్పటి వరకు ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఒకసారి అనకాపల్లి ఎంపీగానూ విజయం సాధించారు. పలుశాఖలకు మంత్రిగా పనిచేశారు. గతంలో కంటే ఈసారి 24,756 ఓట్ల మెజార్టీతో నర్సీపట్నం ప్రజలు గెలిపించారు. ఏకగ్రీవం కావడంతో శనివారం ఉదయం అసెంబ్లీలో అధికారిక ప్రకటన చేయనున్నారు. తదుపరి ఆయనను స్పీకర్ స్థానంలో కూర్చోబెడతారు.

## అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

**అమరావతి జూన్ 21(నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. శాసనసభలో తొలుత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేలుగా ప్రమాణం చేశారు. ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మంత్రులు అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, నారా లోకేశ్, నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, టీజీ భరత్, డోలా బాల వీరాంజనేయస్వామి, బీసీ జనార్దన్‌రెడ్డి, సవిత, గుమ్మడి సంధ్యారాణి, కందుల దుర్గేశ్, ఎన్ఎండీ ఫరూక్ ప్రమాణం చేశారు. పొంగూరు నారాయణ, కొలుసు పార్థసారథి, ఆనం రామ నారాయణరెడ్డి, రామ్‌ప్రసాద్‌రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, కొల్లు రవీంద్ర, సత్యకుమార్, అనగాని సత్యప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్, వాసంసెట్టి సుభాష్ తదితరులతో ప్రొటెం స్పీకర్ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం మిగతా సభ్యులు ప్రమాణం చేశారు. వైకాపా అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు. ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణం చేసిన అనంతరం జగన్ సభలో ఉండకుండా ఛాంబర్‌కు వెళ్లిపోయారు.

## కాశ్మీర్‌లో త్వరలో ఎన్నికలు

(మొదటిపేజీ తరువాయి)

కొత్త ప్రభుత్వం ఏర్పడే సమయం ఎంతో దూరంలో లేదని ప్రధాన మంత్రి అన్నారు.ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా శ్రీనగర్‌లో రెండ్రోజుల పర్యటనలో ఉన్న ప్రధాని శుక్రవారం ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రజల అంచనాలకు అనుగుణంగా తమ ప్రభుత్వం ఫలితాలు చూపెట్టిందని, పనితీరు ఆధారంగానే ప్రజలు 60 ఏళ్ల తర్వాత వరుసగా మూడోసారి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని చెప్పారు. తమకంటే ముందు అధికారంలో ఉన్న ప్రభుత్వాలను ప్రస్తావిస్తూ, గత శతాబ్దంలోని చివరి దశాబ్దంలో అస్థిర ప్రభుత్వాలను చూశామనీ, పదేళ్లలో ఐదుసార్లు ఎన్నికలు జరిగాయని అన్నారు. ఎన్నికలకే దేశం పరిమితమైందే కానీ ఎలాంటి ప్రగతి సాధించలేక పోయిందన్నారు. ఇలాంటి అస్థిరత, అనిశ్చితి సమయంలో ఇండియాను ముందుకు తీసుకువెళ్లేందుకు తాము పగ్గాలు చేపట్టామని, పలు ఒడిదుడుకులను ఎదుర్కొన్నామని చెప్పారు.

## ఎమ్మెల్యే గూడెం అక్రమాలు... 300 కోట్లకు పైనే : ఇడి

(మొదటిపేజీ తరువాయి)

ఆఫీసులపై మనీలాండరింగ్, హవాలా అనుమానాల నేపథ్యంలో ఈడీ ఏకకాలంలో సోదాలు జరిపిన విషయం విదితమే. సోదాలు పూర్తి కావడంతో ఈడీ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది.మైనింగ్ పేరుతో ఎమ్మెల్యే పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు. రూ.300 కోట్లమేర అక్రమాలు జరిగాయి. ప్రభుత్వానికి రూ.39 కోట్లు నష్టం చేకూర్చారు. బ్యాంక్ అకౌంట్లలో అక్రమ లావాదేవీలను గుర్తించాం. అక్రమ మార్గంలో కూడబెట్టిన డబ్బుతో రియల్‌ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టారు. సోదాల సందర్భంగా రూ.19 లక్షలు స్వాధీనం చేసుకున్నాం. బినావిరీల పేర్లతో లావాదేవీలను గుర్తించాం. కొన్ని బ్యాంక్ లాకర్స్‌ని ఇంకా తెరవాల్సి ఉంది. మధుసూదన్ రెడ్డి, మహిపాల్‌రెడ్డికి పలువురు బినావిరీలుగా ఉన్నారని ఈడీ తన ప్రకటనలో పేర్కొంది.

## మాజీ మంత్రికి కటకటాలు తప్పవు

(మొదటిపేజీ తరువాయి)

చేసేందుకు కృషి చేస్తామని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి న్నారు. ఈ సందర్భంగా పెబ్బేరు పట్టణ కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి ఎంపీగా అఖండ విజయం సాధించి మొట్ట మొదటిసారిగా వనపర్తి నియోజకవర్గానికి వచ్చిన ఆయనకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పెబ్బేరు జాతీయ రహదారి బైపాస్ వద్ద ఆయనకు స్వాగతం పలుకుతూ భారీ మోటార్ సైకిల్ల ర్యాలీతో పెబ్బేరు పట్టణానికి చేరుకున్నారు.మొదటగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎంపీ ఎమ్మెల్యేలు నివాళులు అర్పించారు. అనంతరం పెబ్బేరు సుభాష్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి ఎంపీ మల్లు రవి ప్రసంగించారు.పెబ్బేరు మండలాన్ని రెవెన్యూ డివిజన్ గా,మారుస్తామని పెబ్బేరు సంతకు సంబంధించిన భూమిని కాపాడుతామని, పెబ్బేరు పట్టణంలో 30 పడకల ఆసుపత్రిని నిర్మించి తీరుతామని పెబ్బేరు పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు సంయుక్తంగా కష్టపడతామని వారు పేర్కొన్నారు. కొంతమంది నాయకులు పనిగట్టుకుని సంత గురించి ఏవేవో మాట్లాడుతున్నారని సంత విషయంపై రెవెన్యూ శాఖ మంత్రిని కలిసి వినతిపత్రం ఇచ్చామని కలెక్టర్ కు విచారణ చేయమని చెప్పామని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. సంత కబ్జాపై విచారణ జరుగుతుందని త్వరలోనే మాజీ మంత్రి కటకటాల పాలు కావడం ఖాయమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్, పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు, యుగంధర్ రెడ్డి,దయాకర్ రెడ్డి,భాను ప్రకాష్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి, సాయి రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య,మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నిధుల మళ్లింపుపై పవన్ ఆగ్రహం

(మొదటిపేజీ తరువాయి)

అధికారులను పవన్ నిలదీశారు. స్థానిక సంస్థలకు నిధులు ఎందుకు ఇవ్వలేదంటూ అసహనం వ్యక్తం చేశారు. ఆ నిధులను సీఎఫ్ఎంఎస్ ఖాతాకు ఎంత మేర మళ్లించారో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. విజయవాడలో డయేరియా కేసులు ఉత్పన్నం కావడానికి తాగునీటి సరఫరాలో లోపాలే కారణమని ఆయన అభిప్రాయపడ్డారు. మలేరియా సహా వివిధ రకాల అంటువ్యాధుల నివారణ, నీటి ద్వారా సంక్రమిత వ్యాధుల నియంత్రణ, సంసిద్ధతపై మంత్రులు, అధికారులతో చర్చించారు.

# సింగరేణి బతకాలంటే కొత్త... గనులు కేటాయించాలి

(మొదటిపేజీ తరువాయి)

పరిస్థితి ఉండేదని, కొత్త పాలసీ వల్ల నిరంతరం విద్యుత్ సరఫరా అవుతోందని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అవకాశం ఇస్తే అఖిల పక్షంగా వచ్చి ప్రధానిని కలుస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 10వ బొగ్గు వేలం పక్రియను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించారు. సింగరేణికి భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్ ప్రకారం సింగరేణి కి బొగ్గు బ్లాకులు కేటాయించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున మల్లు భట్టి విక్రమార్క వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ నుంచి కాకుండా మొట్టమొదటి సారి కమర్షియల్ బొగ్గు గనుల వేలం పక్రియ హైదరాబాద్ లో నిర్వహిస్తున్నారని తెలిపారు. కిషన్ రెడ్డికి తెలంగాణ పరిస్థితులు బాగా తెలుసన్నారు. సింగరేణి సంస్థ తెలంగాణకి ఆయువు పట్టు, కొంగుబంగారం అన్నారు.




సింగరేణి బొగ్గు వల్లే మన రాష్ట్రంలో థర్మల్ ప్లాంట్స్ నడుస్తున్నాయన్నారు. 130 ఏళ్ల అనుభవం ఉన్న సింగరేణి సంస్థకు కొత్త బ్లాక్ లు కేటాయించాల్సిన అవసరం ఉందని తెలిపారు. త్రైపాక్షిక ఒప్పందాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని తెలిపారు. 1400 వందల మిలియన్ టన్నులు బొగ్గును తియ్యడానికి అవకాశం ఇంకా ఉందని తెలిపారు. 2015లో కొత్త చట్టం వల్ల సింగరేణి తనకు ఉన్న అర్హతలను కోల్పోయిందని తెలిపారు. సత్తుపల్లి, కోయగూడ, మరో రెండు బ్లాక్ లను సింగరేణికి కేటాయించాలని కేంద్రం వద్ద ప్రతిపాదన ఉందన్నారు. సింగరేణి ప్రభుత్వ సంస్థ,కేంద్రం సింగరేణికి సహకారం ఇవ్వకపోవడం బాధాకరం అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల గతంలో ప్రైవేట్ సంస్థల చేతుల్లోకి కోల్ బ్లాక్ కు వెళ్లాయన్నారు. రిజర్వేషన్లు పక్కన పెట్టి ప్రైవేటీకరణ దిశగా వేలం పాట నడవడం వల్ల సింగరేణికి నష్టం వాటిల్లిందన్నారు. 2039 నాటికి సింగరేణి మూతపడే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. రిజర్వేషన్ కోటా లో బొగ్గు బ్లాక్ లు కేటాయించాలని కోరారు. రిజర్వేషన్ల అంశంలో కిషన్ రెడ్డి చొరవ చూపాలని అన్నారు. కిషన్ రెడ్డి అవకాశం ఇస్తే అఖిల పక్షంగా వచ్చి ప్రధానిని కలుస్తామని తెలిపారు. సింగరేణి సంస్థకు కొత్త గనులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. సింగరేణి సంస్థ బతకాలి అంటే కొత్త గనులు కేటాయించడం ఎంతో అవసరముందని తెలిపారు.

# రుణమాఫీకి... లైన్ క్లియర్

(మొదటిపేజీ తరువాయి)

అంతేకాదు రుణాలన్నింటినీ ఏకకాలంలో మాఫీ చేయాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయించింది. డిసెంబర్ 9, 2023 ముందు నాటికి తీసుకున్న రుణాలన్నింటినీ ఒకే విడతలో మాఫీ చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలోని 47 లక్షలకు పైగా మంది రైతులకు ఊరట లభించనుంది. న్నికల హామీలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి రైతుల రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో రుణామాఫీలు చేస్తామని హామీ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. అయితే, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఉండటం కారణంగా ఆలస్యమైంది. ఇప్పుడు ఎన్నికల కోడ్ లేకపోవడంతో రుణాల మాఫీపై స్పీడ్ పెంచింది సర్కార్. ప్రధానంగా ఆగస్ట్ 15 లోపు రైతు రుణాలు మాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఆ ప్రకటన మేరకు ప్రభుత్వం స్పీడ్ పెంచింది. రైతు రుణాల మాఫీ ప్రధానంశంగా రాష్ట్ర మంత్రివర్గం శుక్రవారం భేటీ అయ్యింది. ఈ భేటీలో రైతు రుణమాఫీ ఎలా చెయ్యాలి. దశల వారీగా చేయాలా ఒకేసారి చేయాలా? అర్హులు ఎవరు, ఎవరి రుణాలు మాఫీ చేయాలి? అంశాలపై కూలంకశంగా చర్చించారు. అనంతరం.. రైతు రుణమాఫీని ఏకకాలంలో చేయాలని తీర్మానం చేశారు. అది కూడా ఆగస్ట్ 15 లోపు ఈ పక్రియ పూర్తి చేయాలని నిర్ణయించారు. రుణమాఫీపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. డిసెంబర్ 9 2023లోపు తీసుకున్న రుణాలన్నీ మాఫీ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటల బీమా, మద్దతు ధరపై ఈ కేబినెట్ సమావేశంలో ప్రధానంగా చర్చించి తుది నిర్ణయం తీసుకుంది. ఇందుకు అవసరమైన నిధుల సవిరీకరణతో పాటు విధివిధానాలను కూడా చర్చించి ఒక నిర్ణయం తీసుకోనున్నారు. అయితే.. ఈ పథకాలకు ఎవరెవరు అర్హులు అన్న దానిపై నిర్ణయం కూడా తీసుకోనున్నారు.

# జగన్ వెకిలి నవ్వులకు... చంద్రబాబు సమాధానం

(మొదటిపేజీ తరువాయి)

తిరిగేసరికీ అన్నంత పనీ చేశారు. నిజానికి అంతకు మించే చేశారు. తనను, తన పార్టీనీ తీవ్ర అవమానాలకు గురిచేసిన వైసీపీకి ప్రతిపక్షహోదా సైతం లేకుండా చేసి తలెత్తెకుని అసెంబ్లీలో అడుగుపెట్టారు. మెజార్టీ సాధించి సిఎంగా ప్రమాణం చేసిన చంద్రబాబు రెండున్నరేళ్ల తర్వాత అసెంబ్లీలోకి అడుగు పెట్టారు. వైకాపా నేతలు తీవ్రంగా కించపర డంతో సీఎంగానే మళ్లీ అడుగుపెడతానని 2021లో ఆయన శపథం చేశారు. అది నేడు నెరవేరింది. సమావేశాల ప్రారంభం నేపథ్యంలో అసెంబ్లీకి చంద్రబాబు వచ్చారు. తొలుత అక్కడి మెట్ల వద్ద ప్రణమిల్లి లోపలికి అడుగుపెట్టారు. అనంతరం శాసనసభాపక్ష నేత కార్యాలయంలో పండితులు ఆయనకు వేదాశీర్వచనం చేశారు. ఆ తర్వాత శాసనసభకు చేరుకున్నారు. ఈ సందర్భంగా 'నిజం గెలిచింది.. ప్రజాస్వామ్యం నిలిచింది' అంటూ తెదేపా ఎమ్మెల్యేలు ప్లకార్డులు ప్రదర్శించారు. సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ ఆలింగనం చేసుకున్నారు. తన సతీమణి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా అసెంబ్లీలో అప్పటి మంత్రి అంబటి రాంబాబు మాట్లాడటం, దానికి కొందరు వైకాపా సభ్యులు వంత పాడటం, సభా నాయకుడిగా వారించాల్సిన అప్పటి సీఎం జగన్ వెకిలి నవ్వులతో వారిని ప్రోత్సహించడంతో చంద్రబాబు ఆరోజు తీవ్ర మనస్తాపం చెందారు. ఇన్నేళ్లూ పరువు కోసం బతికాను. అలాంటిది ఈ రోజు సభలో నా భార్య ప్రస్తావన తెచ్చి అసభ్య వ్యాఖ్యలు చేశారు. ఇది గౌరవ సభ కాదు, కౌరవ సభ. ఇలాంటి సభలో నేనుండను. మళ్లీ ముఖ్యమంత్రి గానే ఈ సభలో అడుగు పెడతాను. లేకపోతే నాకు రాజకీయాలే వద్దు. వీరీ అందరికీ ఓ నమస్కారం' అని 2021 నవంబరు 19న శాసనసభలో చంద్రబాబు తీవ్ర అవమానభారంతో భీషణ ప్రతిజ్ఞ చేశారు. ఆ రోజు నుంచీ ఆయన అసెంబ్లీ సమావేశాలకు వెళ్లలేదు. ప్రజాక్షేత్రంలోనే వైకాపాపై బదులు తీర్చుకుని, ప్రతిజ్ఞ నెరవేర్చుకున్నారు. మళ్లీ ముఖ్యమంత్రి గానే సభలో అడుగు పెట్టారు.చంద్రబాబుకు అసెంబ్లీలో ఎదురైన అవమానాలు చూసిన వారెవ్వరూ మళ్లీ ఆయన పుంజుకోగలుగుతారని ఊహించి ఉండరు. 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో చంద్రబాబు కి మొదటి 40 ఏళ్లు ఒక ఎత్తయితే ఈ అయిదేళ్లు ఒకెత్తు. ఈ విషయం చంద్రబాబే స్వయంగా అసెంబ్లీ సాక్షిగా ఎన్నోసార్లు చెప్పారు. గతంలో ఆయన మహా మహా నాయకులను ఢీ కొట్టారు. గెలుపోటములు రాజకీయాల్లో సహజం. గెలిచిన పార్టీ నాయకులు ఓడిన నాయకులను విమర్శించడం, ప్రతిపక్షం సైతం అధికార పక్షంపై రాజకీయ విమర్శలు చేయడం సహజం. కానీ జగన్ మార్కు కక్ష సాధింపు రాజకీయం మాత్రం ఆయన ఎదురు చూసింది కాదు. ఎన్నడూ లేనన్ని అవమానాలూ, కక్ష సాధింపులు ఎదుర్కొన్నారు. టీడీపీ నాయకుల ఆర్థిక మూలాల్ని దెబ్బతీశారు. ఆత్మస్థైర్యాన్ని నీరు గార్చారు. అక్రమ కేసులు బనాయించారు. భౌతిక దాడులు, హింస యథేచ్ఛగా సాగాయి. టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి జరిగినా అప్పటి ప్రభుత్వం ఒక్కరిపైనా చర్యలు తీసుకోలేదు. ఏకంగా చంద్రబాబు ఇంటిపైకి ఓ నేత మందీ మార్బలంతో దండెత్తినా చర్యల్లేవు. చంద్రబాబుపై, తెదేపా నాయకులపై వైసీపీ నాయకులు వెకిలి మాటలతో రెచ్చిపోతోంటే నిలువరించాల్సిన జగన్ అసెంబ్లీలో వారిని నవ్వుతూ ప్రోత్సహించారు. చివరికి తన భార్య వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడేసరికి చంద్రబాబు తట్టుకోలేక పోయారు. పెద్ద పెద్ద నాయకులతో పనిచేశాం. ఏ పరువు కోసం ఇన్నేళ్లుగా బ్రతికానో నా కుటుంబం, నా భార్య విషయం కూడా సభలోకి తీసుకొచ్చి దారుణంగా అవమానించారు' అని భావోద్వేగానికి లోనయ్యారు.

# మనసు శరీరాన్ని కలిపే ప్రక్రియనే యోగ

**న్యూఢిల్లీ/హైదరాబాద్ జూన్ 21(నిఘా న్యూస్):** యోగా అంటే శరీరాన్ని, మనసును కలిపే పక్రియ అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని నిజాం కాలేజీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన యోగా మహోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రాణులు ప్రకృతితో మమేకమవ్వడమే యోగా అంతరార్థమని తెలిపారు. ఇవాళ ప్రపంచమంతా యోగా వైపు చూస్తోందని చెప్పారు. యోగా అలవాటు చేసుకుంటే విజయాలన్నీ చేకూరతాయన్నారు. ప్రధానిగా మోదీ నిర్ణయాన్ని ప్రపంచమంతా ఆచరిస్తోందని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. మోదీ వల్ల యోగాకు అన్ని దేశాల్లో ప్రాముఖ్యత లభించిందని తెలిపారు. కులమతాలకు అతీతంగా అందరూ నేర్చుకోవాల్సిన విద్య యోగా అని వివరించారు. హైదరాబాద్‌లోని కన్హ శాంతివనంలో నిర్వహించిన యోగా దినోత్సవ కార్యక్రమలో తెలంగాణ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ పాల్గొన్నారు. వరంగల్‌లోని సీకేఎం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో చినజీయర్ స్వామి పాల్గొన్నారు. కరీంనగర్‌లోని జ్యోతినగర్ మున్సిపల్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొని యోగాసనాలు వేశారు. ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేయడంతో పాటు మరో పది మందితో యోగా చేసేలా కృషి చేయాలని బండి సంజయ్ పేర్కొన్నారు. యోగా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజు మాత్రమే కాకుండా ప్రతి నిత్యం యోగా చేయడం అలవర్చు కోవాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా యోగా వేడుకలు ఘనంగా జరిగాయి. పలు రాష్ట్రాల్లో యోగాలో మంత్రులు, ప్రముఖులు పాల్గొన్నారు. బిజెపి అధ్యక్షుడు నడ్డా, కేంద్రమంత్రులు యోగా డేలో యోగాసస నాలు వేశారు. ఈ కార్యక్రమానికి వందల సంఖ్యలో చిన్నారులతో పాటు పలువురు హాజరయ్యారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 2015 నుండి ఏటా జూన్ 21న జరుపుకుంటున్నారు. పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం యోగా వేడుకల్లో పాల్గొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని రాష్ట్రంలో ఘనంగా నిర్వహించారు. నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ యోగాసనాలు వేశారు. స్వచ్ఛంద, ఆధ్మాత్మిక సంస్థలు ఆధ్వర్యంలో పలుచోట్ల యోగా శిక్షణ శిబిరాలు ఏర్పాటుచేశారు.

# జీషాన్ హొటల్లో పరేషాన్

### పాచిపోయిన చికెన్, ఆహార పదార్థాలు వడ్డింపు

### తనిఖీలు చేపట్టిన కార్పోరేషన్ కమిషనర్


**రాజేంద్రనగర్ జూన్ 21 (నిఘా న్యూస్):** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దర్గా ఖలీజ్ ఖాన్ వద్ద ఉన్న జీషాన్ హొటల్ లో పాచిపోయిన చికెన్ పలు ఆహార పదార్థాలను ఫ్రిడ్జిలో నిలువ ఉంచి మరుసటి రోజున వినియోగదారులకు అందజేస్తూ అమాయకమైన ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న జిషాన్ హొటల్ నిర్వాహకులు. వివరాల్లోకి వెళితే రెండు రోజుల క్రితం ఓ కస్టమర్ జిషాన్ హొటల్ కి వెళ్లి చికెన్ ఫ్రైడ్ ఐటమ్స్ కొని పార్సల్ గా ఇంటికి తీసుకు వెళ్ళాడు.కుటుంబ సభ్యులతో కలిసి తినేందుకు ఓపెన్ చేశాడు.తీరా చూస్తే పాచిపోయిన చికెన్ కనిపించడంతో



కంగుతిన్నాడు.దీంతో మున్సిపల్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో జీషాన్ హొటల్‌పై కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర,కింది స్థాయి అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించగా పాచిపోయిన ఫ్రిడ్జిలో పెట్టిన చికెన్,అలాగే వండిన చికెన్ ఆహార పదార్థాలు బయటపడ్డాయి. దీంతో పాడైపోయిన ఆహార పదార్థాలు స్వాధీనం చేసుకుని హొటల్ నిర్వహకులకు రూ.10 జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ కార్పోరేషన్‌లో హొటళ్లు,రెస్టారెంట్ల నిర్వాహాకులు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆహార నాణ్యతను పాటించాలన్నారు. హొటళ్ల నిర్వాహాకులపై ఎంతో నమ్మకంతో హొటల్‌లో ఆహారం తీసుకుంటారని,వారి నమ్మకాన్ని వమ్ము చేయవద్దన్నారు.తమ దృష్టికి వచ్చిన ప్రతి హొటల్‌ను తనిఖీ చేసి చర్యలు తీసుకుంటున్నా మన్నారు.అవసరమైతే వినియోగదారులకు తమకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

### ఫిర్యాదులు వస్తైనే తనిఖీలు చేపడతారా..!

రోజు రోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న హొటల్లు రెస్టారెంట్లపై నిత్యం మున్సిపల్ అధికారులు కన్నేసి తనిఖీలు చేపట్టాలని వినియోగదారులు కోరుతున్నారు. అధికారుల నిఘా లోపం వల్లనే ఇలా



హొటల్ నిర్వాహకులు రెచ్చిపోయి కుళ్ళిన పాచిపోయిన ఆహార పదార్థాలతో ఫ్రిజ్లో నిలువ ఉంచి మరుసటి రోజు వినియోగదారులకు అందిస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని,వాపోయారు. ఫిర్యాదులు వస్తేనే స్పందించకుండా నిత్యం హొటళ్ళు రెస్టారెంట్లపై అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని వినియోగదారులు కోరుతున్నారు.

## కావలివారిపల్లిలో విజయోత్సవ సంబరాలు

### పాకాల మండలంలో పులివర్తి నాని ప్రమాణ స్వీకార సంబరాలు



**చంద్రగిరి జూన్ 21(నిఘా న్యూస్):** పాకాల మండలంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం సందర్భంగా పాకాల మండలంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు,కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారుకావలివారిపల్లి పంచాయితీలో గ్రామ పంచాయితీ వద్ద చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని 25 సంత్సరాల తరువాత చంద్రగిరి నియోజకవర్గం నుంచి 43,852 ఓట్ల భారీ మెజారిటీతో గెలిచి మొదటి సారిగా అసెంబ్లీలోకి అడుగు పెట్టి ప్రమాణం స్వీకారం చేసిన సందర్భంలో శుక్రవారం కావలివారిపల్లి గ్రామంలో ప్రమాణ స్వీకార విజయోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా ఢమరుక వాయిద్యాలతో, బాణసంచా డీజే సాంగ్స్ లతో పెద్ద పండుగ వాతావరణం చోటు చేసుకొనింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ పంచాయతీ సర్పంచ్ పొలకల చెంగాలరాయులు,చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు క్రిష్ణమనేని సావిత్రి,మండల నాయకులు బొల్లినేని మహేష్ కుమార్, జగదీష్, శివకుమార్,శశిధర్,చిట్టిబాబు,రాము,పార్టీ కార్యకర్తలు, నాయకులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యేగా ఆరణి ప్రమాణ స్వీకారం

**తిరుపతి జూన్ 21(నిఘా న్యూస్):** ఎమ్మెల్యేగా ఆరణి శ్రీనివాసులు ప్రమాణం చేశారు. ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆరణి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఓం నమో వేంకటేశాయ అంటూ మొదలు పెట్టి దైవశక్షిగా ఆరణి శ్రీనివాసులు ప్రమాణం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం పవన్ కళ్యాణ్‌కు ఆరణి నమస్కరించి కృతజ్ఞతలు తెలిపా రు. ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి జనసేన తరుపున పోటీ చేసి జిల్లాలోనే అత్యధిక మెజారిటీతో ఆరణి శ్రీనివాసులు గెలిచిన విషయం తెలిసిందే.



## పిల్లలు ఉండాల్సింది పనిలో కాదు బడిలో

### మండల విద్యాశాఖాధికారి తులసిరామ్‌జి




**పెద్ద పంజాణి జూన్ 21 (నిఘా న్యూస్):** నేను బడికిపోతా కార్యక్రమంలో భాగంగా కోగిలేరు గ్రామంలో పెద్ద పంజాణి మండల విద్యాశాఖాధికారి తులసిరామ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామంలోని వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ పిల్లలు బడిలో ఉండాలి అని అన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలకు చేరాలని ఉద్దేశ్యం తో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రస్తుతం కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయన్నారు. విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, షూస్, బ్యాగులు సైతం ప్రభుత్వం అందిస్తున్నదన్నారు.విద్యార్థులకు పాఠశాలలో మధ్యాహ్నం నాణ్యమైన భోజ నం అందిస్తున్నారని, నూతన ప్రభుత్వం ప్రతి చదివే బిడ్డకు 15 వేలు తల్లికి వందనం పేరిట అందించే కార్యక్రమం చేపడు తుందన్నారు. కాబట్టి ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌యం లోకేష్, సీఆర్పీ రాధ,సుధాకర్, సుజాత,లక్ష్మీ దేవి,మొగిలి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్గదర్శకుడు ఆచార్య జయశంకర్

(మొదటిపేజీ తరువాయి)

వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఆయనను స్మరించుకున్నారు. ఆయన చిత్రపటం వద్ద సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు నివాళి అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో చాలా చురుగ్గా పాల్గొన్నారని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ భవన్‌లో మాజీమంత్రులు జగదీశ్ రెడ్డి తదితరులు జయశంకర్ విగ్రహం వద్ద నివాళి అర్పించారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన సమయంలోనే తెలంగాణ ప్రాంతానికి జరగనున్న అన్యాయంపై ఆచార్య జయశంకర్ మాట్లాడారని చెప్పారు. జీవితాంతం తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయం, వివక్షపై తెలంగాణ ప్రజలను జాగృతం చేశారన్నారు. జయశంకర్ ఉద్యమ స్ఫూర్తితోనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధన కోసం ఆయన స్ఫూర్తితోనే కెసిఆర్ కృషి చేసారన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా వరంగల్‌లో ఆచార్య జయశంకర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ భవన్ లో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాధన కోసం జయశంకర్ సార్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. జయశంకర్ చూపిన బాటలో పయనిస్తా మన్నారు.

## బిఆర్ఎస్ నుండి... పోచారం కూడా పోయిండు

(మొదటిపేజీ తరువాయి)

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పోచారంతో పాటు ఆయన కుమారుడూ కాంగ్రెస్‌లో చేరారు. ఎన్నికల సందడి సద్దు మణగడంతో కాంగ్రెస్ ఆకర్ష్‌కు పదను పెట్టింది. చాపకింది నీరులా వ్యవహారం చక్కబడింది. అనూహ్యంగా పోచారం శ్రీనివాసరెడ్డి స్వయంగా సిఎం రేవంత్‌ను తన ఇంటికి ఆహ్వానించారు. దీంతో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపి బలరామ్ నాయక్ తదితరులు నేగా పోచారం ఇంటికి వెళ్లారు. కాసేపట్లోనే ఈ ప్రకటన వచ్చింది. అనంతరం రేవంత్, పోచారం విరీడియాతో మాట్లాడారు. రైతుల సంక్షేమానికి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఎన్నో సేవలందించారని రేవంత్‌రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఈ విషయంలో పోచారం సూచనలు స్వీకరిస్తామని చెప్పారు. వ్యవసాయం దండగ కాదని. పండగ చేసే బాధ్యత తమదని చెప్పారు. రైతు సంక్షేమ రాజ్యం కోసం సహకరించే అందరి మద్దతు తీసుకుని ముందుకెళ్తామన్నారు. పోచారం లాంటి వారి సలహాలు తీసుకుని ముందుకు వెళతామని అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా పోచారం శ్రీనివాస్ రెడ్డిని కలిసి పార్టీలోకి ఆహ్వానించా మన్నారు. అండగా పెద్దలు నిలబడాలని కోరినట్టు వెల్లడించారు. తెలంగాణ రైతుల సంక్షేమం కోసం పోచారం కాంగ్రెస్‌లో చేరారని తెలిపారు. 'రైతుల సంక్షేమంపై వారి సలహాలు సూచనలు తీసుకుని ముందుకెళతాం. రైతు రుణమాఫీ విధివిధానాలపై మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోబోతున్నాం. భవిష్యత్‌లో పోచారం శ్రీనివాస్ రెడ్డికి సముచిత గౌరవం ఇస్తాం. నిజామాబాద్ జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఆయన సహకారం తీసుకుంటాం. ఇది రైతు రాజ్యం, రైతు సంక్షేమ రాజ్యం రైతు సంక్షేమం కోసం అవసరమైన అందరినీ కలుపుకుని పోతాం.' అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఉదయం పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలిసి వెళ్లి పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. ఇప్పటికే ప్రాథమిక చర్చలు పూర్తి అయిన వేళ ఇవాళ మర్యాదపూర్వకంగా కలిసి పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. సుమారు రెండు గంటల చర్చల అనంతరం పార్టీలో చేరుతున్నట్టు మాజీ స్పీకర్ పోచారం విరీడియాకు తెలిపారు. రైతు బిడ్డను కాబట్టి, వ్యవసాయంతో ఉన్నటువంటి అనుబంధం తెలుసు కాబట్టి వారు తీసుకుంటున్న నిర్ణయాలకు అండగా ఉండాలని, రైతులు బాగుపడాలని, వారి కష్టాలు తీరాలని ఉద్దేశంతో రేవంత్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరాను. కొన్ని సమస్యలు వస్తాయి.. వాటిని అధిగమిస్తూ ముందుకు వెళ్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్నానని, సీఎం రేవంత్‌ను మనస్ఫూర్తిగా ఇంటికి ఆహ్వానించానని పోచారం తెలిపారు. రైతు సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టుల ప్రగతికి తీసుకున్న నిర్ణయాలు ఆమోదయోగ్యంగా ఉన్నాయన్నారు.

# బిజెపి విధానాలను వ్యతిరేకించండి

## సిపిఎం పార్టీ జిల్లా నాయకులు

**పాలేరు, జూన్ 21 (నిఘా న్యూస్):** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రాజకీయ సైద్ధాంతిక శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్ గా సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను,వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో గుప్త పెట్టుబడిదారులకు ప్రజల సొమ్మును దోచిపెడుతూ కార్పొరేట్లకు కొమ్ముగాస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ప్రజల ముందు ఎండగట్టాలని 400 ఎంపీలు గెలుస్తామని చెప్పి, ప్రజల మద్దతును పొందడంలో బిజెపి విఫలం చెందిందని, విద్యార్థులు ఎంతో కష్టపడి చదువుకున్న నీట్ పరీక్ష వివిధ రకాల పరీక్షల్లో పరీక్షలు లీకులు చేస్తూ విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతుందని, ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని వారన్నారు. ఎంతోమంది ప్రజలు కష్టపడితే తన ఆస్తులను పెంచుకున్నటువంటి ఆదాని, అంబానీలు ప్రజల ఆస్తులను దోస్తునారని పేదవాడు ఇంకా పేదవాడిగానే మిగులుతున్నాడని ఉన్నవాడు ఇంకా ధనవంతుడిగా మారుతున్నాడనే కారణం ఈ సరళీకరణ విధానాలను అమలు చేసే ఫలితంగానే జరుగుతుందని అందుకోసం ఏ కార్మికుడైతే కష్టపడి వస్తువులను తయారు చేస్తారో, వారి



శ్రమను కమ్యూనిస్టు పార్టీలు గుర్తించి గౌరవిస్తాయని, కార్మికుల శ్రమ లేనిది ఈ దేశంలో ఏ వస్తువు తయారు కావడం లేదని కానీ కనీస వేతన చట్టం అమలు చేయడం ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని వారన్నారు. రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకురాలు దొండేటి సుగుణమ్మ,వెంకన్న లు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మనాభుల సుధాకర్, కొలిచలం స్వామి, నెరసుల వెంకటేష్, బింగి రమేష్, అంగిరేకుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ముదిరాజుల బోనాలు



## పట్టు వస్త్రాలు సమర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి

**వేములవాడ, జూన్ 21 (నిఘా న్యూస్):** మున్సిపల్ పాలకవర్గం తరఫున పాలకవర్గ సభ్యులు, కమిషనర్ తో కలిసి ముదిరాజ్ బోనాల పండుగలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు మాట్లాడుతూ ముందుగా ముదిరాజ్ కుల బాంధవులందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీలో భాగంగా పెద్దమ్మ దుర్గమ్మ అమ్మవార్లకు మున్సిపల్ పాలకవర్గం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో సకాలంలో వర్షాలు కురిసి పాడి పంట సమృద్ధిగా పండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో క్షేమంగా ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవార్లకు మొక్కుకున్నారు. బోనాలు తీసే సాంప్రదాయం ఆనాటి కాలం నుండి వస్తుందని ఈ సందర్భంగా ఆ అమ్మవార్ల దీవెనలు ఆశీస్సులు మనందరిపై ఉండి చేసే పనులలో విజయాలు కలగాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ అమ్మవార్లను వేడుకొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ బోనాల పండుగను సంతోషంగా జరుపు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అన్వేష్, వైస్ చైర్మన్ బింగి మహేష్,స్థానిక కౌన్సిలర్ మారం కుమార్, కౌన్సిలర్లు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, నాయకులు, ముదిరాజ్ కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రి వర్సిటీలో అంతర్జాతీయ యోగా దినోత్సవం




**రాజేంద్రనగర్, జూన్ 21 (నిఘా న్యూస్):** రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 10 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్,జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా శిక్షణ గురువులు శ్రీ మధుహాసన్ మూలాచంద్ శర్మ యోగాసనాలు, ప్రాణాయామం శిక్షణ అవగాహనను కల్పించడం జరిగింది. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు ఏకాగ్రత, జ్ఞాపక శక్తిని పెంపొందించుకోవాలని, ఉద్యోగులు పని వాతావరణంలో మానసిక ఒత్తిడిని అధిగమించి ప్రశాంతతతో, జీవనశైలి వ్యాధులను అధిగమించి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 300కి పైగా వాలంటీర్లు, బోధన, బోధనేతర సిబ్బంది, యూనివర్సిటీ అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ పరిశోధన సంచాలకులు డాక్టర్ పి.రఘురామి రెడ్డి,డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ సీమ,విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ జె.సత్యనారాయణ, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సి.నరేంద్ర రెడ్డి,వ్యాయామ విద్య విభాగాధిపతి డాక్టర్ సురేష్,జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ కె.సుమాలిని, డాక్టర్ ఎ.మీనా,డాక్టర్ కె.అరుణ,డాక్టర్ పి.ప్రశాంత్,డాక్టర్ రంజిత్, కె.చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక తరహాలో... తండా డెవలప్మెంట్ బోర్డును ఏర్పాటు చేయాలి

- గిరిజనుల ఐక్యతతోనే సమస్యల పరిష్కారం
- గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి భూక్యా వీరభద్రం




**వైరా, జూన్ 21 (నిఘా న్యూస్):** గిరిజనులు నివసిస్తున్న తండాలు గుడాలలో సంఘం నిర్మాణానికి కృషి చేసి గిరిజనులను ఐక్యం చేయటం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి భూక్యా వీరభద్రం పిలుపునిచ్చారు. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర శిక్షణా తరగతులు వైరా పట్టణంలోని పరుచూరి గార్డెన్ లో జరిగాయి. రెండవ అంశం సంఘం నిర్మాణం కర్తవ్యాలుపై ఆయన బోధించారు. గిరిజన సమస్యలపై తండాలలో కార్యకర్తలు అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం గిరిజనులు ఏకం చేసి పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన అన్నారు. గిరిజన సంఘం పోరాట ఫలితంగా తండాలను గ్రామ పంచాయతీలుగా సాధించుకున్నామని, పోడు రైతులకు హక్కు పత్రాల కొరకు అటవీ హక్కుల చట్టాన్ని రూపొందించడంలో గిరిజన సంఘం కీలకపాత్ర పోషించిందని తెలిపారు. భవిష్యత్ లో దేశవ్యాప్తంగా 15 కోట్ల జనాభా కలిగిన గిరిజనులను ఏకం చేసి ఆదివాసి అధికార రాష్ట్రీయ మంచ్ నాయకత్వన దేశవ్యాప్త ఉద్యమాన్ని నిర్మించాలని కార్యకర్తలకు సూచించారు. ఖమ్మం జిల్లాలో ఐటీడీఏ సాధించడం కోసం అన్ని సామాజిక, ప్రజా సంఘాల శక్తులను ఏకం చేసి ఐక్య ఉద్యమాల ద్వారా సాధించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సబ్ ప్లాన్ నిధులు నేరుగా తండాల అభివృద్ధి ఖర్చు పెట్టాలని, కర్ణాటక తరహాలో తండా డెవలప్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన గ్రామాల్లో ఉన్న ప్రాథమిక, ఉన్నత, ఆశ్రమ పాఠశాలలో సమస్యలపై సర్వే చేసి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, గిరిజన ఉద్యోగస్తులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంఘం విస్తరించడం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, ప్రతి కార్యకర్త సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని, అనేక పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిన సంఘం చరిత్రను అధ్యయనం చేయాలని, విస్తృతంగా తండాలో గిరిజనుల వద్దకు వెళ్లి సంఘం సభ్యత్వం చేర్పించాలని కోరారు, మొదటి పాఠ్యాంశం "గిరిజనులు – సమస్యలు – పరిష్కార మార్గాలు అనే అంశంపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామావత్ శ్రీరాం నాయక్ బోధించారు. ఈ కార్యక్రమంలో బానోత్ బన్సిలాల్, భూక్యా శ్రీనివాస్ నాయక్, భూక్యా కృష్ణ నాయక్, గుగులోత్ పంతు నాయక్, బానోత్ హరిశ్చంద్, అజ్మీర శోభన్ నాయక్, బానోతు మధు, వాంకుడోత్ అమర్ సింగ్, భూక్యా జ్యోతి, భూక్యా విజయ, కునుసోత్ షణ్ముఖ్, బానోతు వెంకన్న, మాలోతు కిషన్, బానోతు రాము తదితరులు పాల్గొన్నారు.



వేములవాడ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో వేములవాడ మున్సిపల్ మేనేజర్ కి తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేసిన గుర్రం అశోక్, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ సభ్యులు.

*-వేములవాడ, జూన్ 21 (నిఘా న్యూస్):*

## జయశంకర్ కు నివాళులు



**వేములవాడ, జూన్ 21 (నిఘా న్యూస్):** తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ వేములవాడ తెలంగాణ చౌక్ లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, సెస్ మాజీ డైరెక్టర్ రామతీర్థపు రాజు, కొండ నర్సయ్య, సీనియర్ నాయకులు వెంగల శ్రీకాంత్ గౌడ్, దుర్శెటి ప్రేమ్ చారీ, బియ్యల ప్రమోద్ రావు, దుర్ముట్ల వెంకట్ రెడ్డి,నూగురి కమలాకర్ రెడ్డి, మైలారం రాము తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పిన టవేరా: చిన్నారి పరిస్థితి విషమం



**దేవరుప్పుల, జున్ 19 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామం లో తిరుమలగిరి నుండి ఉప్పల్ కు రోజు వారిగా నడుస్తున్న ఏపీ 04 టివి 5420 నెంబర్ గల టవేరా లారీని ఓవర్టేక్ చేస్తూ అదుపుతప్పి లెఫ్ట్ నుండి బండి రైట్ కు ఉన్న కల్వర్టుకు గుద్దుకున్న వ్యాన్. అందులో పది మంది ప్రయాణిస్తున్నారు. అందులో భాగంగా నలుగురి పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని అంబులెన్స్ సహాయంతో జనగాం ఏరియా హాస్పిటల్ తరలించడం జరిగింది. అందులో 30 రోజుల పసిపాప తలకిందులుగా కొట్టుకొని ఇబ్బంది పడటం వలన గ్రామంలో చికిత్స కేంద్రానికి వెళ్లగా జనగామ చిన్నపిల్లల హాస్పిటల్ వెళ్ళమని వైద్యులు తెలిపారు. మిగతా ఐదుగురికి స్వల్పంగా గాయాలు తగిలాయి. టవేరాకు సంబంధించిన డ్రైవర్ పరారీలో ఉన్నాడు. ఈ విషయాన్ని దేవరుప్పుల ఎస్సై చెన్నకేశవులు దర్యాప్తు ప్రారంభించారు.

## తెలంగాణ ఆకాంక్షలను నిజం చేసిన మార్గదర్శకుడు

### ఆచార్య జయశంకర్ వర్ధంతి



**దేవరుప్పుల, జూన్ 21 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం. ఈ సందర్భంగా బస్వ సావిత్రి మాట్లాడుతూ తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసి, స్వరాష్ట్ర సాధనకు మార్గం సుగమం చేసిన మహనీయులు, తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్. వారి ఆశయ సాధనలో బంగారు తెలంగాణ దిశగా కేసీఆర్ ప్రభుత్వం కృషి చేసిందని,ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే దిశగా అడుగులు వేయాలని, మహనీయులు కలలు గన్న తెలంగాణ అభివృద్ధి కోసం వారి పాలన ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ ను ఢీ కొన్న బస్సు




**కారేపల్లి, జూన్ 21 (నిఘా న్యూస్):** మోటార్ సైకిల్ ను ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటన సింగరేణి మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాలం మేరకు. కారేపల్లి నుంచి మాదారం వెళ్తున్న ఆర్టీసీ బస్సు కట్టుగూడెం గ్రామ సమీపంలో అటువైపుగా వస్తున్న మోటార్ సైకిల్‌ని ఢీకొనడంతో మోటార్ సైకిల్ నడుపుతున్న యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కారేపల్లి హాస్పిటల్ కి తరలించారు. గాయాల పాలైన యువకుడు గుంపెల్ల గూడెం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రంగంలోకి దిగిన పోలీసులు ఆర్టీసీ బస్సును అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి అకాల మరణం తీవ్ర బాధాకరం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి ఈ సమయంలో ఆ దేవుడు ధైర్యం కల్పించాలని, రూపాదేవి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు.

*-వేములవాడ, జూన్ 21 (నిఘా న్యూస్):*

## జులై 1న.. గోర్ బంజారా సమ్మేళనం

### ఎల్ హెచ్ పిఎస్ నాయకులు భూక్య లక్ష్మణ్



**ఇల్లందు, జూన్ 21 (నిఘా న్యూస్):** ఎల్ హెచ్ పిఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు బెల్లయ్య నాయక్ పిలుపుమేరకు జులై ఒకటిన హైదరాబాద్ రవీంద్ర భారతి వేదికగా జరిగే గోర్ బంజారా జాతీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయడం కోసం బంజారాలు వేలాదిగా తరలి రావాలని ఎల్ హెచ్ పిఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు భూక్య లక్ష్మణ్ కోరారు.

## ఘనంగా బద్ది పోచమ్మ బోనాలు



**వేములవాడ, జూన్ 21 (నిఘా న్యూస్):** వేములవాడ మున్సిపల్ పరిధిలోని లాల పల్లెలో బద్ది పోచమ్మ వీధి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న బోనాల పండుగ సందర్భంగా శ్రీ పెద్దమ్మ, దుర్గమ్మ అమ్మవార్లను దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బద్ది పోచమ్మ వీధి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు లక్ష్మీ రాజం, ఉపాధ్యక్షులు పండగ రాజు,లాల శ్రీకాంత్, మామిండ్ల రాములు, లాల జలపతి రాజయ్య దుర్గాప్రసాద్ మహేష్, విజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అనారోగ్యానికి గురైన సందర్భంగా ఆయనను కలిసి తన యోగ క్షేమాలు తెలుసుకున్న బీజేపీ సీనియర్ నాయకుడు ముప్పిడి శ్రీనివాస్ ఈ సందర్భంగా ముప్పిడి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతాప రామకృష్ణ ఆరోగ్యం కుదుట పడాలని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు.

*-వేములవాడ, జూన్ 21 (నిఘా న్యూస్):*

## నీట్ పరీక్షను రద్దు చేయాలి: సిఐటియు



**నాచారం, జూన్ 21 (నిఘా న్యూస్):** దేశవ్యాప్తంగా నీట్ ఎలిజిబులి ఎంట్రన్స్ టెస్ట్ 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరిగింది. దీనిలో అనేక అవకతవకలు జరిగి నీట్ పరీక్షలో గ్రేస్ మార్కులు కలిపినటువంటి చరిత్ర లేదు పరీక్ష పత్రం పరీక్ష అన్న ముందు రోజు లీకు కావడం జరిగింది. బీహార్ రాష్ట్రంలో లీక్ అయినటువంటి సాక్షాలు కూడా దొరకడం జరిగింది. ఇందులో ర్యాంకుల వారిగా చూస్తే ఒకే ర్యాంకు 62 మందికి రావడం జరిగింది. దీనిలో నీట్ పరీక్ష నిర్వహించే కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని నీట్ ద్వారా నిర్వహించడం జరిగింది. దీనిలో అనేక అవకతవకలు జరిగిన అటువంటి సాక్షాదారాలు దొరకడం జరిగింది. ఒక విద్యార్థి తరపున వేరే విద్యార్థి పరీక్షలు రాసినటువంటి సందర్భాలు ఉన్నవి. ఒక్కొక్క పేపర్ 40 లక్షల పైచిలుకు డబ్బులు తీసుకొని లీగ్ చేయడం జరిగింది. కావున ఇలాంటి అనేక అవ్వక తవకలతో జరిగినటువంటి పరీక్షను వెంటనే రద్దు చేసి మళ్లీ తిరిగి నిర్వహించాలని సిఐటియు సిపిఎం పార్టీ డిమాండ్ చేసి, సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, ఉపేందర్, రాజ్ కుమార్ అబ్దుల్లా నాగరాజ్ తిరుపతి రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



**హిమాయత్ నగర్, జూన్ 21 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హైస్కూల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించినట్లు స్కూల్ కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్ తెలిపారు. ఈ వేడుకలో వ్యాస రచన, పోస్టర్ మేకింగ్, ప్రపంచ యోగా దినోత్సవం చుట్టూ కేంద్రీకృతమై ఆర్ట్, క్రాఫ్ట్ ప్రాజెక్టులు వంటి అనేక రకాల పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. వివిధ యోగా భంగిమలు, శ్వాస వ్యాయామాల ద్వారా విద్యార్థులకు మార్గనిర్దేశం చేసిన ప్రముఖ యోగ శిక్షకురాలు అమిత మిశ్రా చెల్లబోయిన ప్రత్యేక యోగా సెషన్ నిర్వహించారని తెలిపారు. అదేవిదంగా నిజాం కాలేజీ గ్రౌండ్స్‌లో జరిగిన యోగా దినోత్సవ వేడుకల్లో సైతం పాల్గొన్నట్లు తెలిపారు. ఎస్ఎస్ సి, సిబిఎస్ఇ స్ట్రీమ్‌ల నుండి సుమారు మూడు వేల మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు.



హిమాయత్ నగర్ మండల కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన కార్యక్రమంలో 14 మంది లబ్ధిదారులకు అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కళ్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యేలు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సంధ్య రాణి,డిప్యూటీ ఎమ్మార్వో రఘు విష్ణు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

*-హిమాయత్ నగర్, జూన్ 21 (నిఘా న్యూస్):*

## ప్రభుత్వ పాఠశాలల టాపర్స్ కు అభినందనలు



**అంబర్ పేట్, జూన్ 21 (నిఘాన్యూస్):** పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అంబర్ పేట సిపిఎల్ లకోటియా ప్రభుత్వ బాయ్స్ అండ్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులను, వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ శుక్రవారం శాలువాతో సత్కరించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అని మన పెద్దలు అన్నారని, తల్లి తండ్రి తర్వాత గురువే విద్యార్థుల భవిష్యత్తుని తీర్చిదిద్దేవారని ప్రశంసించారు. విద్యార్థుల బాల్యం మరచిపోలేనిదని, దానిని ఆస్వాదిస్తూ జ్ఞాపకాలను పదిలంగా దాచుకొని, గురువుల సారథ్యంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాఠశాల ఉపాధ్యాయులు రజిని,శ్రీధర్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో విజయలక్ష్మి, హెచ్ఎమ్ సుశీలమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షను నిర్వహించలేని కేంద్రం

### నీట్ పరీక్షను రద్దు చేయండి: ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు సుమ



**దేవరుప్పుల, జూన్ 21 (నిఘా న్యూస్):** జూన్ 5వ తారీకున విడుదలైన నీట్ పరీక్షలలో అవకతవకాలు జరిగాయని పేపర్ లీకేజీతో పూర్తి స్థాయిలో విద్యార్థులకు అన్యాయం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం లో అతి ప్రాముఖ్యమైన నీట్ పరీక్షల పైన కేంద్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుంది. విద్యార్థుల జీవితాలతో చెలగాటం అని కొనియాడారు. పరీక్షలు నిర్వహించలేని ఎన్.టి.ఎ సంస్థను తక్షణమే రద్దు చేయాలని ఆ భాద్యతను కేంద్రప్రభుత్వం తీసుకొని మళ్లి విద్యార్థులకు పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేసారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం అడిన ఎన్.టి.ఎ సంస్థను రద్దు చేయాలి,పేపర్ లీకేజీ కి పాల్పడిన నిందితులను శిక్షించాలి అని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు.

## కోరుట్ల వాకర్స్ ఆధ్వర్యంలో యోగ దినోత్సవం



**కోరుట్ల, జూన్ 21 (నిఘా న్యూస్):** కోరుట్ల పట్టణంలో కాలేజ్ గ్రౌండ్ వాకర్స్ ఆధ్వర్యంలో యోగ దినోత్స వం సందర్భంగా యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యోగ నిర్వాహకుడు రవికుమార్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం యోగా రాచ మార్గమని ప్రతిరోజు యోగా చేద్దాం ఆరోగ్యంగా ఆరోగ్యవంతమైన జీవనానికి పునాది వేసుకుందామని ఈ మార్పును మనతోనే ప్రారంభిద్దాం వ్యక్తిగా మారుదాం వ్యవస్థ మారుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పెండం గణేష్, దొంతుల సుందర వరదరాజన్,కంటల భాస్కర్, రాచకొండ శ్రీనివాస్,గుడ్ల శ్రీకాంత్,ఇట్యాల శంకర్,జక్కుల ప్రవీణ్, ద్యావనపెల్లి నటరాజ్, రేగుంట ప్రసాద్,రుద్రంగి శ్రీనివాస్ ఇందూరి ఆనంద్,బండ్ల శేఖర్,రాచకొండ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దోపిడీ దొంగలను త్వరలోనే పట్టుకుంటాం

### మేడ్చల్ డిసిపి నంద్యాల కోటిరెడ్డి



**మేడ్చల్, జూన్ 21 (నిఘా న్యూస్):** మేడ్చ ల్ పట్టణం లో గురువారం జరిగిన నగల దుకాణంలో నగదును అపహరించిన ప్రదేశాన్ని మేడ్చల్ డిసిపి నంద్యాల కోటిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోపిడి దొంగల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టామని తెలిపారు. తొందర్లోనే వారిని పట్టుకుంటామని వివరించారు. ప్రతి ఒక్కరు కూడా వ్యాపార సముదాయాలలో సిసి కెమెరాలు పెట్టుకోవాలని సూచించారు. నిందితులను పట్టించేందుకు నిఘా నేత్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎసిపి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ప్రశాంతత

### మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్




**మేడ్చల్, జూన్ 21 (నిఘా న్యూస్):** సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ కోసం మన రుషులు పూర్వికులు అందించిన యోగాను ప్రతి ఒక్కరు ఆచరించి ఆరోగ్య దేశ నిర్మాణానికి బాటలు వేయాలని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. పతంజలి యోగ సమితి ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీ ఈ సందర్భంగా మాట్లాడుతూ మనిషికి ఎన్ని ఆస్తులు అంతస్తులు, పదవులు ఉన్న ప్రశాంతత కరువైందని అన్నారు. నేటి ఉరుకు పరుగులు సమాజంలో మనిషి తీవ్ర ఒత్తిడిలోనై రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. శారీరిక శ్రమ కరువై చిన్న పెద్ద, పేద గొప్ప అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరికి ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయి అన్నారు. ఒత్తిడి తగ్గించుకుంటే ఏదైనా సాధించవచ్చు, ముఖ్యంగా ఆరోగ్యాన్ని కాపాడుకో పచ్చని అందుకు యోగ సాధన ఎంతో ఆవశ్యకత అని అన్నారు. ఆర్థిక అభివృద్ధితో పాటు ఆరోగ్య దేశంగా భారత్ ఆదర్శవంతంగా తయారు కావాల్సిన అవసరం ఉందన్నారు. మరోసారి ప్రపంచానికి విశ్వ గురువు గా భారత దేశాన్ని నిలిపేందుకు మనకు పరంపరగా వస్తున్న యోగాను ఆచరించి ఆరోగ్యవంతులుగా జీవించాలని కోరారు. ఆరోగ్య దేశాన్ని తయారు చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యోగాను అందరికీ అందించాలని సంకల్పంతో 10 సంవత్సరాల క్రితం అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రారంభించడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రజిత రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, మేడ్చల్ మాజీ జెడ్పిటిసి శైలజా హరినాథ్, జిల్లా రైతు సమితి మాజీ అధ్యక్షుడు నందా రెడ్డి, డబిల్ పూర్ మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు ఆంజనేయులు, పతాంజలి సమితి జిల్లా అధ్యక్షుడు కిషోర్, మేడ్చల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హరినాథ్, కోశాధికారి మల్లారెడ్డి, ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, పతాంజలి సభ్యులు కవిరాజ్, మురళి, శ్రీనివాస్, తారక్, ప్రవీణ, పుష్పలత నాయకులు ప్రభాకర్ రెడ్డి, కిషన్ రావు, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జువ్వాడి జన్మదిన వేడుకలు



**కోరుట్ల, జూన్ 21 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్లో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం కోరుట్ల పట్టణంలోని నిరాశ్రయులకు కాంగ్రెస్ నాయకుడు చిట్టిమిల్లి రంజిత్ గుప్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం,బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరమాండ్ల సత్యనారాయణ,ఎంఎ నయిం,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి,చిట్టి మిల్లి రంజిత్ గుప్తా,వెంకటస్వామి,నేమూరి భూమయ్య,శ్రీరాముల అమరేందర్, చెట్లపల్లి రంజిత్ కుమార్,సోగ్రాభి,అరె వెంకట్,చింత రూప లత,షేక్ చాంద్,యూసఫ్,రిజ్వాన్, సత్యనారాయణ,నజ్జు,రియాజ్,ఎండి రహీం,ఎండి జానీ, మ్యాకల నరసయ్య,గడ్డం వెంకటేష్ గౌడ్,ఎంబేరి సత్యనారాయణ, తునికి సాయి కృష్ణ, గడ్డం సాయి కృష్ణ, మచ్చ కవిత,తుపాకుల భాజన్న,ఓలెపు రాజేష్, పెరుమాండ్ల వెంకటేష్, గడిల అశోక్, మహిపాల్ రెడ్డి, దుబ్బాక అరుణ్,యాకూబ్,విజయ్ కుమార్, అల్లాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ఒత్తిడి దూరం

### పాకాల ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థుల ర్యాలీ



**చంద్రగిరి, జూన్ 21 (నిఘా న్యూస్):** పాకాల మండలం మొగరాల ప్రభుత్వ హైస్కూల్లో పిటి మాస్టర్ ఆధ్వర్యంలో యోగ ప్రార్థనతో యోగా కార్యక్రమం మొదలు పెట్టి,సూర్య నమస్కారాలు,యోగ,ధ్యానం శుక్రవారం నిర్వహించారు. అనంతరం బాల బాలికలు యోగా ప్రదర్శన చేశారు.పాకాల ప్రభుత్వ బాలుర,జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మునిరాజ ఆధ్వర్యంలో,అధ్యాపకులు విద్యార్థులు కలిసి పాకాల ఆర్టీసీ బస్టాండ్ కూడలి వరకు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.యోగాను దైనందిన జీవితంలో కొంత సమయం కేటాయించి అలవర్చు కోవడం ద్వారా శారీరక,మానసిక ఒత్తిడిని జయించి దృఢంగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.అలాగే పాకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆసనాలు నిర్వహించి యోగా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన పూర్వీకులు సుమారు ఐదువేల సంవత్సరాలకు ముందే సనాతన ధర్మ కాలం నుండి యోగా అనే అద్భుతమైన సాధనను మనకు అందించారని,ప్రతి ఒక్కరూ యోగా సాధన మన దైనందిన జీవితంలో అలవర్చుకోవడం ద్వారా శారీరక,మానసిక ఒత్తిడిని జయించి దృఢంగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.దైనందిన జీవితంలో ఉద్యోగులు,విద్యార్థులు ఇతరులు అందరూ తమ శారీరక మానసిక దృఢత్వం కోసం యోగా కోసం ప్రతి రోజూ కొంత సమయం కేటాయించి ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# బిజెపి కార్యాలయంలో యోగా దినోత్సవం



**వరంగల్, జూన్ 21 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యాలయంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం కార్యక్రమం యోగా గురువు వడ్డమానుకోట తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొని అందరికి అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ యోగా అనేది భారతదేశంలో ఉద్భవించిన పురాతన భౌతిక, మానసిక ఆధ్యాత్మిక అభ్యాసం. యోగా అనేది మనస్సు శరీరం, ఆలోచన చర్యలు ఐక్యతను కలిగి ఉంటుంది. మన ఆరోగ్యానికి మన శ్రేయస్సుకు విలువైన సంపూర్ణ విధానం. యోగా అంటే వ్యాయామం మాత్రమే కాదు, మీతో, ప్రపంచంతో ప్రకృతితో ఏకత్వ భావాన్ని కనుగొనడానికి ఇది ఒక మార్గం, యోగా అనేది శారీరక శ్రమ కంటే ఎక్కువ రోజువారి జీవితంలో సమతుల్య వైఖరిని కొనసాగిస్తుందని పనితీరులో నైపుణ్యాన్ని ఇస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, డాక్టర్ పెసర విజయచందర్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకుల రఘునాథ్ రెడ్డి, రాధారపు శివకృష్ణ, ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు, జిల్లా కార్యదర్శి మోలుగురి శ్రీనివాస్, ముంద్రాతి వెంకటేశ్వర్లు, కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతి కుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగోళ్ళ భరత్ వీర్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి భారత్ అందించిన బహుమతి యోగా

### రాచకొండ సిపి తరుణ్ జోషి



**హైదరాబాద్, జూన్ 21 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని అంబర్ పేట సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యోగా అనేది ప్రపంచానికి భారత దేశం అందించిన గొప్ప బహుమతి అని పేర్కొన్నారు. యోగా సాధన వల్ల మానసిక, శారీరక ఆరోగ్యం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసుశాఖలో తీవ్రమైన ఒత్తిడి మధ్య అహర్నిశలు పనిచేసే సిబ్బందికి యోగా సాధన ఎంతో ఉపశమనం కలిగిస్తుందని పేర్కొన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది తమ వీలును బట్టి తప్పనిసరిగా యోగా సాధన చేయాలని సూచించారు. ఈ యోగా కార్యక్రమంలో రాచకొండ డిసిపిలు, అదనపు డిసిపిలు, హెడ్ క్వార్టర్స్ లోని పలు స్థాయిల అధికారులు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సరోజ్ యోగా అండ్ వెల్ నెస్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా ట్రైనర్లు ఎస్.భవానీ, సిహెచ్ సంతోషి,స్వర్ణలత, ఎం.పుష్ప, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట్, జూన్ 21 (నిఘా న్యూస్):*

## మేడ్చల్ యువత అధ్యక్షులుగా రామస్వామి



**మేడ్చల్, జూన్ 21 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజ్, యువత విభాగం రాష్ట్ర అధ్యక్షులు పందుగ బాలు ముదిరాజ్ లు మేడ్చల్ పట్టణానికి చెందిన దుబ్బ రామస్వామి ముదిరాజ్ ను మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా యువజన అధ్యక్షులుగా నియమిస్తూ ధ్రువీకరణ పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కృపా సాగర్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం మల్లేశం, రాష్ట్ర సెక్రటరీ సత్తయ్య, మేడ్చల్ మండల అధ్యక్షులు తూరి అశోక్ ముదిరాజ్, డబిల్ పూర్ గ్రామ అధ్యక్షులు సత్యనారాయణ, డబిల్ పూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ వై. సత్యనారాయణ, మండల ప్రచార కార్యదర్శిగా వి.మురళి, తదితరులు పాల్గొన్నారు.

## మట్టిని తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత



**తూప్రాన్, జూన్ 21 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని ఘనపూర్ గ్రామంలో గురువారం అర్ధ రాత్రి సమయంలో అక్రమంగా మట్టి ని తరలిస్తున్నారన్న సమాచారం మేరకు తక్షణమే వాటిని వెంబడించి మూడు టిప్పర్లు ఒక హిటాచిని తూప్రాన్ ఎస్సై శివానందం అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఎలాంటి అనుమతులు పత్రాలు లేకుండా అర్ధరాత్రి వేళలో మట్టిని అక్రమంగా తరలిస్తున్న టిప్పర్లను ఎస్ఐ శివానందం అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఎవరైనా సరే ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి టిప్పర్లను నడిపినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్




**నారాయణపేట, జూన్ 21 (నిఘా న్యూస్):** ప్రజా పాలన ద్వారా వచ్చే దరఖాస్తులను వెంటనే అప్లోడ్ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. శుక్రవారం నారాయణపేట మున్సిపల్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను కంప్యూటర్ లో ఎలా అప్ లోడ్ చేస్తున్నారో ఆయన దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రతిరోజు వచ్చిన దరఖాస్తులను వెంటనే ఆన్లైన్ నమోదు చేసి అప్లోడ్ చేయాలన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కొనసాగుతున్న షీ టాయిలెట్ బ్లాక్, మీటింగ్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయించాలని మున్సిపల్ కమిషనర్ సునీత కు సూచించారు.

## ధాతరపల్లిలో యోగా దినోత్సవం



**తూప్రాన్, జూన్ 21 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని మల్కాపూర్ ధాతరపల్లి గ్రామాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పాఠశాల పరిధిలో యువకులు స్కూల్ విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. దాతర్ పల్లి కొలిచెలిమి లక్ష్మణ్, కిష్టాల రవి ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం థీమ్ 'యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ' భారతదేశంతో సహా ప్రపంచ వ్యాప్తంగా 10వ యోగా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని యోగా ద్వారా ఆరోగ్యకరమైన శరీరం, మానసిక ఉల్లాసం, వ్యాధి రహిత జీవితం ఉంటుందని దీనిపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ దినోత్సవాన్ని ముఖ్య ఉద్దేశ్యమని యోగ ద్వారా బలిష్టమైన శరీరము చురుకైన మేధస్సు శరీరంలో నూతన ప్రక్రియ ఏర్పాటు జరుగుతుందని వారు తెలిపారు. ఈయోగ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు యాదగిరి రావు, కొలిచెలిమి లక్ష్మణ్, కిష్టాల రవి, పలువురు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో యోగా దినోత్సవం



**నాగార్జునసాగర్, జూన్ 21 (నిఘా న్యూస్):** నందికొండ మున్సిపాలిటీలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నాగార్జున సాగర్ బీసీ గురుకుల పాఠశాలలో ఎన్ సి సి ఆధ్వర్యంలో విద్యార్థులు యోగాసనాల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ రజనీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులతోపాటు, ఆటపాటలు యోగాసనాలు నేర్చుకోవాలని, యోగ చేయడం వలన శరీరం దృఢంగా తేజస్సుగా ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి ఆఫీసర్స్ వెంకటేశ్వర్లు, మహేష్, ఏటీపీ సురేష్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంట కాలువల్లోని మెరకను తీయించండి

### ఏపీ కౌలురైతు సంఘం విజ్ఞప్తి



**పామర్రు, జూన్ 21 (నిఘా న్యూస్):** పంట కాలువ మురుగు కాలువలలో పేరుకు పోయిన గుర్రపు డెక్క, తూటి కూర వెంటనే నిర్మూలించాలని, మురుగు, పంట కాలువల లో పేరుకుపోయిన మెరకను తీయించి, కాలువలకు మరమ్మత్తులు చేయించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఏపీ కౌలురైతు సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. వంటకాలువలకు నీరు విడుదల చేయకముందే పనులు పూర్తి చేస్తే రైతులకు మేలు కలుగు తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పామర్రు నియోజకవర్గానికి నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులు కుమార్ రాజా మొవ్వ మండలంలోని రైతులు, కౌలు రైతులకు న్యాయం చేస్తారని ఆశతో ఎదురుచూస్తున్నారని అన్నారు. రైతు సమస్యలను పరిష్కరించే దిశలో శాసనసభ్యులు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయ సీజన్ సిద్ధంగా ఉంది కావున సంబంధిత అధికారులతో చర్చించి మండలంలోని మేజర్,మైనర్ కాలువలలో పూడికతీత పనులు తీయించాలని, కాలువలకు మరమ్మత్తులు చేపట్టాలని ఏపీ కౌలు రైతు సంఘం విజ్ఞప్తి చేసింది.

## పెబ్బేరులో ఘనంగా యోగా దినోత్సవం



**పెబ్బేరు, జూన్ 21 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పెబ్బేరు పట్టణంలోని ప్రముఖులు పాల్గొని యోగాసనాలు వేశారు. యోగా మాస్టర్లు యోగా ప్రాముఖ్యతను వివరించి మెళకువలు నేర్పించారు. యోగా శిక్షకులు మాట్లాడుతూ యోగాతో మానసిక ఉల్లాసం, శరీర దృఢత్వం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా యోగాను అలవాటూ చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా శరీరాన్ని అనేక వ్యాధుల నుంచి దూరంగా ఉంచడంతో పాటు, మీ మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపర్చుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో పెబ్బేరులో ప్రతిరోజు యోగా ఆసనాలతో కొంతమందికి శిక్షణ నేర్పుతున్న గౌడుగు శాంతన్నను పట్టణ పుర ప్రముఖులు యోగా శిక్షకులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్, సాయినాథ్, వైనమోని మహేష్,మిర్చి వెంకటేష్,దయాకర్ రెడ్డి, ఎల్లస్వామి దుర్గాప్రసాద్,చిన్నరాములు, అంజి, జి.బాలవర్ధన్, శివనారాయణ, డాక్టర్ సలీం,ఖాజా డా.పవన్ కూమార్,శంకర్, లక్ష్మణ్ నాయక్ నాగరాజు,లక్ష్మణ్ నాయిడు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ చామలను కలిసిన కాంగ్రెస్ నేతలు



**భువనగిరి, జూన్ 21 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువననగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి అత్యధిక మెజార్టీతో గెలిచి ఈనెల 23 వ తారీఖున ఎంపీ పదవి ప్రమాణ స్వీకారం చేయబోతున్న చామల కిరణ్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ ,రాష్ట్ర కార్యదర్శి ఎనగండ్ల సుధాకర్, భువనగిరి కౌన్సిలర్ గంగ, యువజన వలిగొండ మండల ప్రధాన కార్యదర్శి పడమటి గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు సిఐ ని సన్మానించిన కాంగ్రెస్ నేతలు



**ఇల్లందు, జూన్ 21 (నిఘా న్యూస్):** ఇల్లందుకు నూతనంగా సీఐ బాధ్యతలు చేపట్టిన బత్తుల సత్యనారాయణ ను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ డాక్టర్ జి.రవి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా పంచాయతీ పరిషత్ ఇల్లందు నియోజకవర్గ చైర్మన్ ఎండి ఇబ్రహీం, ఇల్లందు పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు ముత్యాల లక్ష్మణ్, ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ బి.ఎన్ గోపాల్ మాజీ కౌన్సిలర్ ధరావత్ కృష్ణ నీలపు రమేష్ ఇల్లందు ఐఎన్టీయూసీ మాజీ ప్రెసిడెంట్ లింగాల జగన్నాథం బీసీ సెల్ అధ్యక్షులు ఆనంద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసిక తిరుమల్ అన్నం సత్యనారాయణ బానోత్ రవి కంది సదానందం ముత్యాల రవి. సాయి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సాధనలో జయశంకర్ పాత్ర మరువలేనిది

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి, జూన్ 21 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కోసం సాగిన చివరిదశ పోరాటంలో జయశంకర్ పాత్ర మరువలేనిదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ 13వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ద్వారానే ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని సాధిస్తామని నమ్మిన మహానేత జయశంకర్ సార్ అని ఆయన గుర్తు చేశారు. పదేళ్లపాటు కొనసాగిన బీఆర్ఎస్ ప్రగతి పాలనలో జయశంకర్ స్ఫూర్తి ఇమిడి ఉన్నదని, ఆయన చేసిన త్యాగాలను, స్ఫూర్తిని ప్రతి ఏడాది స్మరించు కోవలసిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం నేటి నాయకులు, యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, మాణిక్యం, రఘువర్ధన్ రెడ్డి, నాగన్న యాదవ్, కంచెరవి, ఉంగ్లం తిరుమల్, రహీం, గోవర్ధన్ చారి, వెంకటేశ్వర చారి, మహేశ్వర్ రెడ్డి, సయ్యద్ జమీల్, చిట్యాల రాము, జానంపేట శ్రీను, సురేష్, స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు గన్నోజు మోహన్ చారి, రమేష్ చారి, చాణక్య చారి, మోనేష్ చారి, బ్రహ్మచారి, మల్లికార్జున చారి, నారాయణ దాస్ పవన్, కపిలవాయి ప్రసాద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

# సంపూర్ణ ఆరోగ్యానికి చిరునామ యోగ



**ఖమ్మం, టౌన్ జూన్ 21 (నిఘా న్యూస్):** సంపూర్ణ ఆరోగ్యానికి చిరునామా యోగ అని ప్రతి ఒక్కరు యోగ తప్పనిసరిగా చేసి ఆరోగ్యంగా జీవించాలని 10వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ఖమ్మం పాదం యోగ నిపుణులు సంధ్య పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ బుడిగెం శ్రీనివాస్, డాక్టర్ సామినేని సీతయ్య, కార్యదర్శి కొండమీద వెంకట్, కార్మిక నేత మంద వెంకటేశ్వర్లు పౌర సమాజానికి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం స్థానిక పెవిలియన్ గ్రౌండ్ నందు ఉదయం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాదం యోగ ఆర్గనైజేషన్ వారి సౌజన్యంతో యోగ దినోత్సవం ఉత్సాహ భరితంగా కొనసాగింది. గత వారం రోజులుగా పెవిలియన్ గ్రౌండ్ నందు పాదం యోగ ఆర్గనైజేషన్ వారు ఉచిత యోగ శిక్షణ నిర్వహించారు. శుక్రవారం అంతర్జాతీయ యోగ దినోత్సవం, ఉచిత యోగ శిక్షణ ముగింపు సందర్భంగా పాదం యోగ నిపుణులను పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం, ప్రాచీన భారతదేశం నుండి ప్రపంచ సాధన వరకు యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తుందన్నారు. ఆరోగ్యపరంగా యోగ విశిష్టతను గుర్తించిన ఐక్యరాజ్యసమితి 2014లో జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా గుర్తించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అర్వపల్లి నిరంజన్, విజయకుమార్, రామనాథం, కిశోర్, నర్సింహారావు, వెంకటేశ్వర్లు, పులగర భాస్కర్, అంబాల వెంకటేశ్వర్లు, యోగ నిపుణులు శోభారాణి, సమత, సహజ, సమన్వీత తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మర వాడలో డ్రై డే కార్యక్రమం

### 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి



**వరంగల్, జూన్ 21 (నిఘా న్యూస్):** పరిసర ప్రాంతాలలోని కాలి స్థలాల్లో నీరు నిల్వ ఉండడం వలన దోమలు పుట్టుక వచ్చి ప్రజల్ని అనారోగ్య పాలు చేస్తున్నాయని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం సందర్భంగా శుక్రవారం కొత్త కుమ్మర వాడల్లోని ఖాళీ స్థలంలో మురుగునీరు నిలిచి ఉన్న నీటిలో మహానగర పాలక సంస్థ మలేరియా విభాగం ఆధ్వర్యంలో 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి గుంతలలో ఆయిల్ బాల్ వేసి ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఖాళీ స్థల యజమానులు వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకొని గుంతలలో మొరం నింపుకోవాలని కోరారు. తమ తమ ఇండ్లలో ప్రతి శుక్రవారం ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అక్కరకు రాని వస్తువులలో వర్షం నీరు నిల్వ ఉన్నచో వెంటనే పారబోయాలన్నారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున పలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనారోగ్యమునకు గురైనచో వెంటనే డాక్టర్లను సంప్రదించి వైద్యం పొందాలన్నారు. డ్రై డే కార్యక్రమంలో మలేరియా హెల్త్ ఇన్స్పెక్టర్ మధుకర్ హెల్త్ అసిస్టెంట్ శివకుమార్ స్థానికులు ఆవునూరి కృష్ణమూర్తి ఆవునూరు సునీత వరలక్ష్మి యాకూబ్ బీ సిబ్బంది ప్రదీప్ సరిత కిరణ్ అనిల్ కుమార్ నాగరాజులు తదితరులు పాల్గొన్నారు.

# యోగా ఆసనాలతో సంపూర్ణ ఆరోగ్యం

### డాక్టర్ ఎన్.ప్రత్యూష



**సీతాఫల్ మండి, జూన్ 21 (నిఘా న్యూస్):** హడావిడి జీవితంలో మనిషి ఆరోగ్యం పై శ్రద్ధ వహించడం విస్మరించారని, తద్వారా అనారోగ్యాలకు గురి అవుతున్నామని డాక్టర్ ఎన్. ప్రత్యూష వెల్లడించారు. ఉన్న సమయంలో కొంత సమయం వ్యాయామం చేయడానికి కేటాయించడంతో అనారోగ్య సమస్యలు దరి చేరవని స్పష్టంగా వివరించారు. సీతాఫలమండి కుట్టి వెల్లోడి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఎన్.ప్రత్యూష రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు వైద్య సేవలు అందించిన అనంతరం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని పిహెచ్ఎన్ విజయ రాణి యోగ ఆసనాలు ఎలా చేయాలో నేర్పించడం జరిగిందని తెలిపారు. తదనంతరం డాక్టర్ ఎన్.ప్రత్యూష ప్రజలకు యోగ ఆవశ్యకతపై వివరించారు. అదేవిధంగా యోగా ప్రాముఖ్యతను తెలిపారు. ప్రతిరోజు కొంత సమయం యోగ ఆసనాలు చేయడం వలన రక్తపోటు, మధుమేహం, థైరాయిడ్, తదితర వ్యాధులు దరి చేరవని పేర్కొన్నారు. పైన సూచించిన వ్యాధులు సంక్రమించిన వారికి రక్తపోటు మధుమేహం అదుపులో ఉంటాయని విశ్వాసం కల్పించారు. మానసికంగా, శారీరకంగా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని భరోసా కల్పించారు. కావున ప్రతి ఒక్కరు ఉన్న సమయంలో కొంత సమయం వ్యాయామానికి కేటాయించి అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# ఆరోగ్యంపై శ్రద్ధ తప్పనిసరి డాక్టర్.సలీమా అమీస్



**హైదరాబాద్, జూన్ 21 (నిఘా న్యూస్):** ప్రజలు ఆరోగ్యంపై దృష్టి సారించి, డాక్టర్లు సూచించిన ఆరోగ్య నియమావళి పాటిస్తే రోగాలు దరి చేరవని డాక్టర్ సలీమా ఆమీస్ రోగులకు భరోసా కల్పించారు. సీతాఫలమండి డివిజన్ పరిధిలోని రవీంద్ర నగర్లోని బస్తీ దవాఖానాలో డాక్టర్ సలీమా అమీస్ అస్వస్థతకు గురై ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు ఆప్యాయతతో పలకరించి నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అస్వస్థతకు గురైన ప్రజలు ప్రాథమిక దశలో డాక్టర్లను సంప్రదిస్తే ప్రాథమిక వైద్యంతోనే వ్యాధులు నయం అవుతాయని తెలిపారు. అస్వస్థతకు గురైనప్పుడు ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహిస్తే వ్యాధి తీవ్రతరం పెరుగుతుందని, తద్వారా అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని వెల్లడించారు. కావున ప్రజలు అస్వస్థతకు గురైనప్పుడే డాక్టర్లను సంప్రదించడం ఉత్తమమైన మార్గమని హితవు పలికారు. బస్తీ దవాఖానాల లో బిపి పరీక్షలతో పాటు, మధుమేహం తదితర వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయితే నెలకు సరిపడే మాత్రలు, ప్రతినెల పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అధిక రక్తపోటుకు, మధుమేహానికి గురైన వారు డాక్టర్లు సూచించిన మాత్రలను క్రమం తప్పకుండా సమయానుసారంగా వినియోగిస్తే రక్తపోటు, మధుమేహం వ్యాధులు అదుపులో ఉంటాయని భరోసా కల్పించారు. మాత్రలు వినియోగించడంలో నిర్లక్ష్యం వహిస్తే మాత్రం రక్తపోటు, మధుమేహం వ్యాధుల తీవ్రతరం అధికమై గుండెపోటు, కిడ్నీకి అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని సూచించారు. దీంతోపాటు పక్షవాతం రావడానికి ఆస్కారం ఉంటుందని గుర్తు చేశారు. కావున వ్యాధుల లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్లను సంప్రదించి, డాక్టర్లతో వైద్య సేవలు పొంది డాక్టర్లు సూచించిన మాత్రలు, ఔషధాలు వినియోగించి, ఆరోగ్య నియమాలు పాటించి ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



వలిగొండ గ్రామ శివారులో శుక్రవారం అశోక్ లేలాండ్ గూడ్స్ లో 10 క్వింటాల పిడిఎస్ బియ్యం ను మహమ్మద్ సాదిక్ (45) భువనగిరికి అక్రమం గా తరలిస్తుండగా పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

*-వలిగొండ, జూన్ 21 (నిఘా న్యూస్):*

## స్మశాన వాటికను పరిశీలించిన కార్పొరేటర్



**బాగ్ అంబర్ పేట్, జూన్ 21 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ మోహిన్ చెరు స్మశాన వాటికలో రూ.2 కోట్ల 70 లక్షల వ్యయంతో చేపట్టిన నూతన భవనం, మరుగుదొడ్లు, షెడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుడు బి.వెంకట రెడ్డి,స్మశాన వాటిక ప్రబంధక కమిటీ సభ్యులు నూతన కంటి శ్రీహరి, కుంకుమ బలరాం, బొద్దుల కృష్ణ యాదవ్, మిర్యాల శ్రీనివాస్, వెంకటరమణ రాజు, మేఘ సాయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే యోగాభ్యాసం ప్రారంభించాలి

### రంగసాయిపేటలో యోగా దినోత్సవం



**వరంగల్, జూన్ 21 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో గల రంగసాయిపేట లోని స్థానిక లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో శుక్రవారం జాతీయ యోగా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు వివిధ యోగ విన్యాసాలతో అందరినీ అబ్బురపరచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శేర్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ నేటి జీవితంలో యోగ అందరికీ అవసరమని అన్నారు. మానవుని శ్వాస, శరీరం రెండు కలిపితేనే యోగ అని అన్నారు. యోగతో అనేక రకాల వ్యాధులను కూడా నయం చేయొచ్చని పేర్కొన్నారు. విద్యార్థి దశనుండే యోగాను అలవాటు చేసుకున్నట్లయితే భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు ఉండవని చెప్పారు. మానసిక, ఆరోగ్య పరిపుష్టి కేవలం యోగాతోనే సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఒలంపిక్ అసోసియేషన్ ట్రెజరర్ బైరబోన కైలాస్ యాదవ్, వరంగల్ జిల్లా యోగ అసోసియేషన్ కార్యదర్శి సోమరాజు కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ అంజయ్య, చంద్రశేఖర రావు, కత్తి. కుమారస్వామి, డాక్టర్ ఆకారపు. రాజగోపాల్, బరపట్ట రవి,యాకుబ్ పాషా, పాఠశాల కరస్పాండెంట్ శేర్ల రజిని, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కోదండరాం

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరుల హాజరు



**షాద్ నగర్, జూన్ 21 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని తెలంగాణ ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ కోదండరాం ఆవిష్కరించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర టీజేఏసీ ఉద్యమ నాయకులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు. స్థానిక టీజేఏసీ నాయకులు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఆయా పార్టీల నాయకులు ఉద్యమకారులు హాజరయ్యారు.

## నాగారంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**హైదరాబాద్, జూన్ 21 (నిఘా న్యూస్):** ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాగారం మున్సిపల్ పరిధిలో నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రా రెడ్డి ఆధ్వర్యంలో కుంట్ల బలరాం రెడ్డి గురూజీ, యోగ సాధనలు చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజలు ప్రతినిత్యం యోగా ద్వారా మన జీవనశైలిని మెరుగు పరుచుకోవచ్చని, మన పూర్వీకులు బ్రహ్మ ముహూర్తంలో నిద్ర లేచి ప్రతినిత్యం ధ్యానం, ప్రాణాయామం, యోగ సాధనల వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్లు జీవించేవారన్నారు. పూర్వికులు మనకు చూపించిన మార్గాన్ని ఎంచుకొని ప్రతిరోజు మన జీవన విధానంలో వ్యాయామం లేదా కాలినడక మీకు అనువైనది. ఏదో ఒక వ్యాయామం ఎంచుకొని యోగాతో ప్రజలందరూ ఆరోగ్యంగా జీవించాల్లన్నదే అభిప్రాయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అవగతం చేసుకున్నారు.



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజాం కళాశాల మైదానంలో ఈబీవీ ఫౌండేషన్ అండ్ నైజాలా నిర్వహించిన యోగా మహోత్సవ్ - 2024లో పాల్గొన్న కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి.

*-హైదరాబాద్, జూన్ 21 (నిఘా న్యూస్):*

## అదుపు తప్పిన కారు బోల్తా: మహిళకు తీవ్ర గాయాలు



**లోకేశ్వరం, జూన్ 21 (నిఘా న్యూస్):** మండలం రాజుర-మన్మధ్ రహదారిపై శుక్రవారం కారు అదుపుతప్పి బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గుడి హత్నూర్ గ్రామం నుండి రాజుర గ్రామంలోని బంధువుల ఇంటికి వెళ్తున్న క్రమంలో పొట్పల్లి క్రాస్ రోడ్డు వద్ద ప్రమాదం జరిగింది. కారులో ఆరుగురు ప్రయాణించగా మహిళకు తీవ్ర గాయాలు కాగా మిగిలిన వారికి స్వల్ప గాయలైనట్లు తెలిపారు. గాయాలైన వారిని 108 లో భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## అక్రమ నిర్మాణాల కూల్చివేత



**అబ్దుల్లాపూర్ మెట్, జూన్ 21 (నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ మండలం పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ తట్టిఅన్నారం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నం.117లో అక్రమ నిర్మాణాలు తహసిల్దార్ రవీందర్ దత్తు ఆదేశాల మేరకు జేసిబీతో కూల్చివేసిన రెవెన్యూ అధికారులు కుంట్లూరు గ్రామ పరిధి సర్వే నం.24లో వేసిన కంటైనర్ ను తొలగించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రవీందర్ దత్తు మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టినా ఆక్రమించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మరో జర్నలిస్టుపై మట్టియి మాఫియా దాడి



**సిద్దిపేట, జూన్ 21 (నిఘా న్యూస్):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామ శివారులోని చెరువులో అక్రమంగా మట్టిని తరలిస్తుండడంపై, మండల విలేకరి నర్సింహరెడ్డి వార్తలు రాసినందుకు గురువారం అక్రమ మట్టి వ్యాపారుల ముఠా కాపుకాసి దాడి చేసి గాయపరిచారు. నర్సింహరెడ్డికి బలమైన గాయాలు తగిలి పక్కటెముకలు విరిగి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న , జర్నలిస్ట్ సంఘం టి యూ డబ్ల్యూ జె , ఐజెయు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రంగాచారి టియూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కూతురు రాజిరెడ్డి సంజీవరెడ్డి, కొండపాక మండల రిపోర్టర్లు జగన్ మోహన్ రెడ్డి, వెంకటేశం, దేవి కిరణ్, కనకారెడ్డి అక్కడికి చేరుకొని నర్సింహరెడ్డి పై దాడికి పాల్పడిన దుండగుల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుండి జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయానికి చేరుకొని దాడికి పాల్పడిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు.

## జయశంకర్ ఆశయాలను కొనసాగిద్దాం



**బైంసా, జూన్ 21 (నిఘా న్యూస్):** పట్టణంలోని తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలను కొనసాగిద్దామని పలువురు వక్తలు అన్నారు జయశంకర్ పురస్కరించుకొని శుక్రవారం బైంసా పట్టణంలోని జయశంకర్ కాలనీలో గల విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షుడు బెజ్జంకి రవి జేఏసీ నాయకులు డాక్టర్ రామకృష్ణ గౌడ్ డాక్టర్ మోహన్ బైంసా పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి సాగర్ కోశాధికారి అశోక్ జయశంకర్ కాలనీ సభ్యులు బెజ్జంకి శ్రీనివాస్ నాగపూర్ శ్రీనివాస్ కొత్తపల్లి శ్రీనివాస్ వెంకటేష్ దశరథ్ అవధూత్ పటేల్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక వట సావిత్రి పూజలు



**లొకేశ్వరం, జూన్ 21 (నిఘా న్యూస్):** మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం వటసావిత్రి వ్రతపూజలను మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. సందర్భంగా ఆలయ పూజారి వేద పండితులు అములు మాట్లాడుతూ పవిత్రమైన జేష్టమాసంలో వివాహమైన మహిళలు తమ భర్తల సంపూర్ణ ఆరోగ్యం, ఆయుష్షు, కుటుంబంక్షేమంకోరి ఈ వటసావిత్రి పూజలు, వ్రతాలను ఆచరించుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

# షాద్ నగర్ లో జయశంకర్ వర్ధంతి వేడుకలు

- 27వ వార్డులో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నివాళి
- హాజరైన మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్, జడ్పీ వైస్ చైర్మన్ ఈటా గణేష్




**షాద్ నగర్, జూన్ 21 (నిఘా న్యూస్):** ప్రొఫెసర్ జయశంకర్ చూపిన పోరుబాట ఎంతో గొప్పదని నేడు కోట్లాదిమంది తెలంగాణ ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నారంటే దానికి సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ పుణ్యమని మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, జెడ్పి వైస్ చైర్మన్ ఈటా గణేష్, మున్సిపల్ చైర్మన్ నరేందర్ వైస్ చైర్మన్ నటరాజన్ తదితర పట్టణ కౌన్సిలర్లతో కలిసి 27వ వార్డులో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ సేవలను గుర్తు చేసుకున్నారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణనే స్వప్నించి, శ్వాసించి మూడు తరాల ఉద్యమకారులకు ప్రేరణగా నిలిచిన మహా మనిషి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తున్నట్లు నవీన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన మన మధ్య లేకపోయినా ఆయన ఆశయాలు మన ముందు ఉన్నాయని ఆయన అందించిన గొప్ప తెలంగాణ స్ఫూర్తినీ ఎన్నటికీ మరవబోరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మున్సిపల్ చైర్మన్ నరేందర్ వైస్ చైర్మన్ నటరాజన్ కౌన్సిలర్ జిటి శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్, కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీనరసింహారెడ్డి, రాజ్యలక్ష్మి, యుగంధర్ రాధాకృష్ణ, శ్రీశైలం, గుట్ట రాజు, నక్కల వెంకటేష్ గౌడ్, పల్లె శ్రీనివాస్ రెడ్డి జూపల్లి శంకర్, సాయి ప్రసాద్ పిల్లి శేఖర్, కిషోర్, చీపురి రవి యాదవ్, గౌస్ జానీ, గుడ్డు యాదవ, లక్ష్మణ్ నాయక్ సాయి ప్రసాద్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేముల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహిద్దాం



### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు

**వలిగొండ, జూన్ 21 (నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు వేముల మహేందర్ మూడవ వర్ధంతి కార్యక్రమాన్ని వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం మండల కేంద్రంలోని రేణుకాదేవి,జనని,చిరంజీవి హాస్పిటల్స్ యందు చికిత్స పొందుతున్న వారికి పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు మాట్లాడుతూ అమరజీవి వేముల మహేందర్ చిన్న తనం నుండే సిపిఎం పార్టీకి ఆకర్షితుడై విద్యార్థి,యువజన సంఘం మండల డివిజన్ స్థాయిలో వివిధ హోదాల్లో పనిచేసి గుర్తింపు తెచ్చుకొని సిపిఎం మండల కార్యదర్శిగా జిల్లా కమిటీ సభ్యులు గా పులిగిల్ల-సుంకిషాల ఎంపిటీసీగా మండల పరిషత్ ఉపాధ్యక్షుడుగా నిరంతరం ప్రజల కోసం పనిచేశారని అన్నారు పార్టీలు,కులం,మతం,ప్రాంతం సంబంధం లేకుండా మండల కేంద్రంలో అందరికీ అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేశాడని అన్నారు. మండల సిపిఎం పార్టీకి,ప్రజా ఉద్యమాలకు ఆయన లేని లోటు తీర్చలేనిదని ఆయన స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్వహిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు, తుర్కపల్లి సురేందర్,చీర్క శ్రీశైలం రెడ్డి,మెరుగు వెంకటేశం,కూర శ్రీనివాస్ కల్కురి రామచందర్,పట్టణ కార్యదర్శి గర్దాసు నర్సింహ,మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య,కందడి సత్తిరెడ్డి నాయకులుదొడ్డి భిక్షపతి, కొండూరు సత్తయ్య,చెరుకు జంగయ్య,వేముల నాగరాజు,గంజి శ్రీనివాస్, మంగ బాలయ్య,ఎండి.షాహిద్,రుద్రపల్లి లింగయ్య,దొడ్డి స్వామి, వేముల అనిల్, ప్రశాంత్,వేముల శ్రవణ్,నరేందర్,యెసోప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల వసతి గృహాన్ని ప్రారంభించాలి




### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు

**వలిగొండ, జూన్ 21 (నిఘా న్యూస్):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల వసతి బాలికల గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై రెండు వారాలు గడుస్తున్నా ఇప్పటికి ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు మాత్రం ప్రారంభం కానీ పరిస్థితి ఉంది అన్నారు. సంక్షేమ హాస్టల్లో వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అనేక రకాలుగా విద్యార్థులకు సంక్షేమ హాస్టల ద్వారా నాణ్యమైన విద్య అందిస్తామని అనేక సార్లు హామీలు ఇచ్చిన ఇలా సరైన సమయానికి హాస్టల్లో ప్రారంభించకుండా పేద విద్యార్థులను వెనుకంజ పడేస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఒక వైపు ప్రైవేటు పాఠశాలలు ప్రారంభమై అడ్మిషన్లు అవుతూ క్లాసులు జరిగేందుకు సిద్ధమవుతా ఉన్నారు. కానీ ప్రభుత్వం మాత్రం ఎలాంటి చిత్తశుద్ధి లేకుండా ఆ విద్యార్థుల పట్ల హాస్టల్ల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. వెంటనే ప్రభుత్వం నిర్లక్ష్యం సంక్షేమ హాస్టల్లో ప్రారంభించి విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించాలన్నారు. వెంటనే సంక్షేమ హాస్టల్లో మౌలిక సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు హాస్టల్లో ప్రారంభించాలన్నారు. అదేవిధంగా ఆదర్శ పాఠశాలలోని హాస్టల్లో వార్డెన్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ హాస్టల్లో వార్డెన్ లేక సంవత్సరం గడుస్తా ఉన్న ఇప్పటివరకు ప్రభుత్వం వార్డెన్ ఏర్పాటు చేయలేక పోయింది. వెంటనే ప్రభుత్వం వార్డెన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు రక్షణగా ఉండేలాగ చూడాలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వలిగొండ పట్టణ అధ్యక్షులు మైసోల్ల నరేందర్ కార్యదర్శి సాయి, భరత్,మహేష్,కార్తీక్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమా రాణి కవితలు వినసొంపుగా ఉన్నాయి



**సిద్ధిపేట, జూన్ 21 (నిఘా న్యూస్):** సర్వజన సేవా ట్రస్ట్, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన ప్రపంచ సంగీత దినోత్సవ సందర్భంగా శుక్రవారం సామాజిక స్పృహ అనే అంశంపై కవి సమ్మేళనం రవీంద్ర భారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా కూచిపూడి నాట్య గురు కళా రత్న లయన్, డాక్టర్ ఎస్ పి భారతి, మెంబర్ కేంద్ర సంగీత నాటక అకాడమీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ డాక్టర్ ఆచార్య పద్మశ్రీ, కొలకలూరి ఇనాక్, వెంకటేశ్వర యూనివర్సిటీ పూర్వ ఉపాధ్యక్షులు ఏపీ సాహిత్య అకాడమీ చైర్మెన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బీఆర్ ఎస్ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, కోలేటి దామోదర్, సినీ దర్శకులు చంద్ర మహేష్, రిటైర్డ్ జడ్జ్ బూర్గుల మధుసూదన్, ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస గుప్తా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం, కొండపాక మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్పడ గ్రామానికి చెందిన తెలుగు ఉపాధ్యాయురాలు ఇప్ప ఉమా రాణి కవితలను విని చాలా బాగుందని ఆ కవితా గానం తమని మంత్రముగ్ధుల్ని చేసిందని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ మురళి మోహన్ రాజు, సర్వజన సేవా ట్రస్ట్ ఫౌండర్ పున్నం సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మేడ్చల్ జోన్ డిసిపి గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన ఎన్.కోటిరెడ్డి.

*-మేడ్చల్, జూన్ 21 (నిఘా న్యూస్):*

## బషీరాబాద్ లో ఘనంగా ఏరువాక పూర్ణిమ

### పూజారి జయరామచారి



**తాండూరు, జూన్ 21 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో ఏరువాక పూర్ణిమ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగిందని పూజారి జయ రామాచారి వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరువాక పూర్ణిమ వేడుకలను పురస్కరించుకొని మహిళా భక్తులు హనుమాన్ దేవాలయంలో గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారని తెలిపారు. ఆధునిక జీవనంలో మనిషి ఒత్తిడికి గురవుతున్నాడని, తద్వారా అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని గుర్తు చేశారు. కావున అందరూ ఉన్న సమయంలో కొంత సమయాన్ని భగవంతుని సన్నిధిలో గడిపి, ప్రజలందరూ ప్రశాంత జీవనానికి అలవాటు పడతారని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు సిద్ధా మహిళా భక్తులు గ్రామ భక్తులు పాల్గొన్నారు.

## యోగా ఒక జీవన విధానం

- ఆందోళనలు మానసిక ఒత్తిడి తగ్గించుకోవడానికి ఉపయోగకరం
- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




**ఖమ్మం, జూన్ 21 (నిఘా న్యూస్):** యోగ కొందరిది కాదని ఇది అందరిదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. యోగ ఒక కులం, మతం, వర్గం, భాషకు సంబంధించింది కాదని ఎన్నో ఏళ్ల నుంచి తరతరాలుగా వస్తుందని పెద్దలు ఇచ్చిన ఆస్తిగా యోగాను కలెక్టర్ అభివర్ణించారు. 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో జిల్లా ఆయుష్, యువజన క్రీడల శాఖలు సంయుక్త ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ తో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం యోగ సాధకులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. మనమందరం ఆరోగ్యంగా ఉండాలంటే శారీరకమైన శ్రమ ఒక్కటే సరిపోదని, మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఆందోళనలు మానసిక ఒత్తిడి తగ్గించుకోవడానికి యోగా ఆసనములు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఏ సమస్యకైనా పరిష్కరించే ధైర్యం యోగ మాత్రమే అన్నారు. వివిధ రకాల వ్యాయామాలతో మానసిక దృఢత్వాన్ని పొందుతామని తద్వారా పూర్తి ఆరోగ్యంగా జీవిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి సునీల్ రెడ్డి, లక్ష్మి నారాయణ, డా. రాంచందర్ రావు, డాక్టర్ రవికుమార్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక దృఢత్వానికి యోగ దివ్య ఔషధం



**సంగారెడ్డి, జూన్ 21 (నిఘా న్యూస్):** మానవుని శరీరంలో మానసిక ఒత్తిడి తగ్గిస్తూ శరీర దృఢత్వంగా ఉంచే శక్తి యోగ సాధన ఉందని అదనపు ఎస్పి సజీవ్ రావ్ అన్నారు. అంతర్ జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూజిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆదేశాల మేరకు శుక్రవారం అంతర్ జాతీయ యోగా దినోత్సవాన్ని జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు అడ్మిన్ ఆర్ఐ. రాజశేఖర్ రెడ్డి ఆద్వర్యంలో యోగా శిక్షకులు యాదవరెడ్డి యస్.ఐ.ద్వారా సిబ్బందితో యోగా ఆసనాలు సూర్య నమస్కారాలు, ప్రాణాయామము, తదితర ఆసనాలు చేయించడం వల్ల కలిగే ఉపయోగాలు వివరించారు.జూన్ 21నే యోగా దినోత్సవం జరుపు కోవడానికి గల కారణం వివరించారు.ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపు పొందడంతో శుక్రవారం అంతర్జాతీయయోగాదినోత్సవంగాజరుపుకోవడం జరుగుతుంద న్నారు. యోగా విజ్ఞానం శరీరం పైననే కాదు మనసు పైన కూడా పట్టు సాధించడం యోగా లక్ష్యం. స్వామి వివేకానంద చెప్పినట్లు విరోచిత కార్యం తొణికసలాడె జీవకల, ఆశావాహ దృక్పథం, ఇవన్నీ శక్తికి సంకేతాలు అన్నారు. జిల్లా ప్రజలకు అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



మేడ్చల్ మండల ప్రజా పరిషత్ అద్యక్షులు వీర్లపల్లి రజిత రెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డబిల్ పూర్ మాజీ సర్పంచ్ రాజమల్ల రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దయానంద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, రఘుపతి రెడ్డి మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

*-మేడ్చల్, జూన్ 21 (నిఘా న్యూస్):*

# నీట్ పరీక్షను రద్దు చేయాల్సిందే

### కేంద్ర విధ్యశాఖ మంత్రి రాజీనామా చేయాలి

### విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన

**ఖమ్మం, జూన్ 21 (నిఘా న్యూస్):** నీట్ పేపర్ లీకేజిపై సుప్రీంకోర్టు జడ్జితో సమగ్ర విచారణ జరిపించి, భాద్యులను కఠినంగా శిక్షించాలని భాధ్యత వహిస్తూ ఎన్.టీ.ఏ సంస్థను తక్షణమే రద్దు చేసి నైతికంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని,లేకుంటే దేశాన్ని స్తంభింపచేస్తాం అన్ని ఎస్ఎఫ్ఐ,డి.వై.ఎఫ్.ఐ, ఏఐఎస్ఎఫ్,యూత్ కాంగ్రెస్, ఏ.ఐ.వై.ఎఫ్,పి.డి. ఎస్.యు,పి.వై.యల్,పి.డి,ఎస్. యు,ఎన్.ఎస్.యు.ఐ జిల్లా కార్యదర్శులు తుడుం ప్రవీణ్,షేక్.బషీరుద్దీన్,ఇటికల రామకృష్ణ, యడ్లపల్లి.సంతోష్,నాలబాల రామకృష్ణ, వి.వెంకటేష్,ఎన్.వి రాకేష్, మస్తాన్,కూరపాటి.రమేష్, ఆశిఫ్ లు హెచ్చరించారు.నీట్ పేపర్ లీకేజికి కారణమైన ఎన్.టీ.ఏ సంస్థను తక్షణమే రద్దు చేసి,సుప్రీంకోర్టు జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని, నైతికంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని,మోడీ బీజేపీ స్పందించాలనీ తదితర డిమాండ్స్ తో స్థానిక ఎన్.ఆర్.బి.జి.యన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి జడ్.పి సెంటర్ వరకు భారీ ర్యాలీ స్టూడెంట్ మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.తొలుత డిగ్రీ కళాశాల నుండి ప్రారంభమైన ర్యాలీలో ఆయా సంఘాల నాయకులు, కార్యకర్తలతో పాటు వివిధ కలశాలల నుండి వచ్చిన వందలాది మంది విద్యార్థులు మోడీ డౌన్ డౌన్, మోడీ, బీజేపీ సర్కార్ ముర్దబాద్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేస్తూ మోడీపై కన్నెర్ర చేసి ఇల్లందు క్రాస్ రోడ్ మీదుగా జెడ్.పి సెంటర్ వరకు విద్యార్థిలోకం కదం తొక్కి గర్జించింది.అనంతరం జెడ్పి సెంటర్ లో జరిగిన సభలో వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నీట్ పేపర్ లీకేజిపై విద్యార్థులు,తల్లితండ్రులు ఆందోళనలు చేస్తుంటే కనీసం దేశ ప్రధాని బీజేపీ




నాయకత్వం స్పందించక పోవడం దారుణమని,కేవలం బీజేపీ అధికారంలోకి ఉన్న బీహార్, గుజరాత్ తదితర రాష్ట్రాలల్లో పేపర్ లీకేజి అయిందని ఈ లీకేజిలో బీజేపీ నేతల ప్రమేయం ఉందని వారు ఆరోపించారు.నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్ .టి.ఏ)అంత బీజేపీ ఏజెన్సీ గా మారిందని వెంటనే ఎన్ .టి.ఏ నీ తక్షణమే రద్దు చేసి, నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.పేపర్ లీకేజిపై మోడీ,బీజేపీ స్పందించకపోగా సుప్రీం కోర్టు జడ్జితో న్యాయ విచారణకు ప్రధాని మోడీ ఎందుకు ఆదేశించడం లేదని వారు ప్రశ్నించారు.వెంటనే సుప్రీం కోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించి బాద్యులపై కఠిన చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఈ డిమాడ్స్ సాధనకై దేశ వ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు, ఉద్యమాలు రూపకల్పన చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్,పి.వై.యల్ రాష్ట్ర నాయకుడు మంద సురేష్, ఏ.ఐ.వై.యఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దాశోజు శ్రావణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొనుకుల సుధాకర్,ఏ పి.డి. యస్.యు జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్,పి.వై. యల్ జిల్లా అధ్యక్షుడు ఉమా శంకర్,పి.డి.యస్.యు జిల్లా అధ్యక్షుడు క్రాంతి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సంగీత, యూత్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్,యన్.యస్.యు.ఐ నాయకులు బొల్లం.మహేష్, ఉదయ్ కిరణ్,గంగాధర్ ఆయా విద్యార్థి,యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు శీలం.వీరబాబు, కూరపాటి.శ్రీనుసాయి,ప్రేమ్,నవీన్, వినోద్,మనోజ్,మధు,శివ, గౌతమ్,నాగుల్ మీరా, గోపి, ఉపేందర్, భరత్, రవీందర్, సందీప్, పృథ్వి, విష్ణు, శ్రీహరి,గోపి భాను, సాగర్, ఉమేష్, గోపి,శంకర్, హర్ష నాయక్, భూక్యా.రవి,సురేష్ నాయక్ లు, గుగులోత్. అనిల్, మారెబోయిన.రామకృష్ణ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవం

### వేడుకలలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే



**నాచారం, జూన్ 21 (నిఘా న్యూస్):** ప్రపంచ యోగ డే సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందరికీ యోగ డే శుభాకాంక్షలు తెలిపారు.యోగ డే సందర్భంగా మల్లాపూర్, చిలుకా నగర్ లో ఏర్పాటు చేసిన యోగ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యోగ అనేది మన ఆధ్యాత్మిక, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఒక అద్భుతమైన సాధనం. నిత్యం యోగ సాధన ద్వారా మన జీవనశైలిని మార్చుకోవాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మీర్ పేట డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ చిలుకా నగర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి, సర్మొట్ స్కూల్ యాజమాన్యం విజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కావలివారిపల్లిలోజి విజయోత్సవ సంబరాలు

### పాకాల మండలంలో పులివర్తి నాని ప్రమాణ స్వీకార సంబరాలు



**చంద్రగిరి, జూన్ 21 (నిఘా న్యూస్):** పాకాల మండలంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం సందర్భంగా పాకాల మండలంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు,కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారుకావలివారిపల్లి పంచాయితీలో గ్రామ పంచాయితీ వద్ద చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని 25 సంత్సరాల తరువాత చంద్రగిరి నియోజకవర్గం నుంచి 43,852 ఓట్ల భారీ మెజారిటీతో గెలిచి మొదటి సారిగా అసెంబ్లీలోకి అడుగు పెట్టి ప్రమాణం స్వీకారం చేసిన సందర్భంలో శుక్రవారం కావలివారిపల్లి గ్రామంలో ప్రమాణ స్వీకార విజయోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా ధమరుక వాయిద్యాలతో, బాణసంచా డీజే సాంగ్స్ లతో పెద్ద పండుగ వాతావరణం చోటు చేసుకొనింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ పంచాయతీ సర్పంచ్ పొలకల చెంగాలరాయులు, చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు క్రిష్ణమనేని సావిత్రి,మండల నాయకులు బొల్లినేని మహేష్ కుమార్,జగదీష్, శివకుమార్,శశిధర్,చిట్టిబాబు,రాము,పార్టీకార్యకర్తలు, నాయకులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## చంచల్ గూడ జైల్లో పిల్లి కరిచింది

### మాజీ డిసిపి రాధా కిషన్ రావు పై పిల్లి దాడి గాయాలు



**హైదరాబాద్, జూన్ 21 (నిఘా న్యూస్):** ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టు చంచల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ టాస్క్ డిసిపి రాధాకిషన్ పై పిల్లి దాడి చేసి కరిచినట్లు తెలిసింది. దీంతో ఆయనకు గాయం కావడంతో జైలు అధికారులు రాధాకిషన్ రావుకు అక్కడి వైద్యులచే టిటి ఇంజక్షన్ ఇప్పించారు. ఈ సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టున రాధాకిషన్ రిమాండ్ ఖైదీగా జైలులోని కృష్ణా బ్యారక్ లో ఉంటున్నారు. ఈ బ్యారక్ లో రాధా కిషన్ రావు నిద్రిస్తున్న సమయంలో బ్యారక్ చొరబడిన పిల్లి ఆయనపై దూకి కరిచింది. రాధా కిషన్ రావు అరవడంతో జైలు సిబ్బంది అప్రమత్తమై బ్యారక్ తాళాలు తెరిచి జైలు లోని ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స చేయించి ముందు జాగ్రత్తగా టిటి ఇంజక్షన్ ఇప్పించారు. బ్యారక్ పిల్లి చొరబడడం ఇదే మొదటిసారి అని జైలు అధికారులు చెబుతున్నారు. ఇలాంటి సంఘటనలు తిరిగి పునరావృత్తం కాకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు అంటున్నారు.

## ఎమ్మెల్యే కృషితో జూనియర్ కళాశాల

### బషీరాబాద్ ఎంపీపీ కరుణ



**తాండూరు, జూన్ 21 (నిఘా న్యూస్):** ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి కృషి ఫలితం గానే బషీరాబాద్ మండల కేంద్రం లో జూనియర్ కళాశాలను ఈ విద్య సంవత్సరం మంజూరు చేయించి, కళాశాలలో విద్యాబోధన జరిగేటట్లు ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎంపీపీ కరుణ వెల్లడించారు. ప్రభుత్వ కళాశాలను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని మొత్తం బోధన ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి కి కోరగా, ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి చొరవతో అన్ని సబ్జెక్టు లకు మొత్తం బోధన ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని తెలిపారు. బషీరాబాద్ మండలం లో ప్రభుత్వం కల్పించిన ఈ సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదవాల్సిన విద్యార్థులు ఈ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సద్వినియోగం చేసుకోని ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని ఆకాంక్షించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను సద్వినియం చేసుకోవడంతో విద్యార్థులకు ఆర్థిక భారం తగ్గుతుందని, అదేవిధంగా దూరపు ప్రయాణం సైతం తగ్గుతుందని గుర్తు చేశారు. ప్రభుత్వ కళాశాల లో చేరి ఉన్నత చదువులు చదువుకొని అందరు ఉన్నత ఆశయాలను సాధించాలని వెల్లడించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని భరోసా కల్పించారు. విద్యార్థులకు విద్యా పరంగా కావలసిన అన్ని వసతులు సమకూర్చడం జరిగిందని తెలిపారు. మండల పరిధిలోని విద్యార్థులు జూనియర్ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఫెవికాల్ క్లబ్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం



**హబ్సిగూడ, జూన్ 21 (నిఘా న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా హబ్సిగూడ డివిజన్ లోని రామంతపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఫెవికాల్ క్లబ్ అధ్యక్షులు చెల్లోజు ఎల్లాచారి ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన విచ్చేశారు. యోగ గురువు బొడ్డుపల్లి రవి యోగాసనాలు నేర్పించి యోగ ప్రాముఖ్యత తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ మాట్లాడుతూ మనిషి శరీరాన్ని రోగాలకు దూరం చేసేది యోగ. మానసిక, శారీరక పటిష్టత యోగాతో సాధ్యమని, మనకున్న సమయంలో ప్రతిరోజూ కొంత సమయం యోగకు కేటాయించుకొని, మానసిక ఒత్తిడిని తగ్గించుకొని ఆరోగ్యవంతమైన జీవితం అనుభవించాలి చిన్న, పెద్ద, ప్రతి ఒక్కరూ పలు యోగ ఆసనాలు చేయడం వల్ల మన శరీరానికి శక్తి రావడమే కాకుండా రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. యోగా ద్వారా సంపూర్ణమైన ఆరోగ్యం సంరక్షణ మరియు ఏకాగ్రత పెరిగేకొద్ది ఎక్కువ జ్ఞానాన్ని ఆర్జించవచ్చని అది మనస్సును, ఆత్మను, శరీరాన్ని ఏకం చేసే మహోన్నతన సాధనం అని అందరూ ప్రతి రోజు ఈయొక్క యోగా ఆసనాలు అలవాటు చేసుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు నాగారం భాస్కర చారి, పులిమామిడి శ్రీహరిచారి, కోడిపర్తి రామచంద్రంచారి, యాలాల వెంకటేశంచారి, నారాయణ, రాళ్ళబండి కుమారస్వామి, పూసల కనకచారి, కేతోజు రాఘవులు, ఇంచార్జ్ అజయ్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



**రామంతపూర్, జూన్ 21 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్, ఆర్టీసీ కాలనీ లో శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ అమ్మవారి గుడి ప్రతిష్టాపన 17వ వార్షికోత్సవం, శ్రీరామ కాలనీలో శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవ ప్రత్యేక పూజలలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రనాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, గంధం నాగేశ్వరావు, మేరు సతీష్ పాలకూరి శ్రీకాంత్ గౌడ్,మోహన్ బాబు, మల్లికార్జున్, వెంకట రమణ సురం శంకర్ చాంద్ పాషా బోసాని పవన్, ఆలే రమేష్, మనీష్ రవి, మంజుల అనంద్,చేగురి శ్రీను,టోనీ, శ్రీరామ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కేశవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి –ఇటికల విష్ణు మూర్తి, కోశాధికారి–చంద్రాయ యాదవ్, మందపాటి శ్రీనివాస్ రెడ్డి ,రాంచంద్ర చారి, విజయలక్ష్మి ,ప్రశాంత్ ,అంజనేయులు ,సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల శ్రమ ఫలితమే నా విజయం

### ఎమ్మెల్యే పులివర్తి నాని



**చంద్రగిరి, జూన్ 21 (నిఘా న్యూస్):** చంద్రగిరి నియోజకవర్గంలో నా విజయం కార్యకర్తల శ్రమ ఫలితమని ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. శుక్రవారం ప్రమాణస్వీకారం చేసిన ఆయన ఎన్నో అవమానాలు, కష్టాలు, బాధలు, దాడులు, కేసులు ఎదుర్కొని టీడీపీ ఇంతటి భారీ విజయాన్ని సాధించిందంటే అది ముమ్మాటికీ కార్యకర్తల కృషి ఫలితమే అని పులివర్తి నాని స్పష్టం చేశారు. చివరి శ్వాస వరకు కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటానని తెలిపారు.

## ఘనంగా యోగా దినోత్సవం




**బోడుప్పల్, జూన్ 21 (నిఘా న్యూస్):** విద్యార్థులు శారీరకంగా, మానసికం గా ఎదగాలంటే శరీరానికి యోగ అన్నది తప్పని సరిగా ఉండాలి. అప్పుడే విద్యార్థి అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించగలుగుతాడన్న విషయం అందరికీ తెలిసినదే అయినా కూడా ప్రస్తుత సమాజంలో పిల్లలు శరీరానికి శ్రమ లేకుండా ఆటలను ఆడుతున్నారు. దీనివల్ల అతిచిన్న వయసులోనే ఊబకాయం వంటి అనారోగ్యాలకు గురవుతున్నారు. యోగ వలన విద్యార్థులకే కాకుండా ప్రతి ఒక్కరికి కూడా చక్కని ఆరోగ్యం, ఏకాగ్రత సొంతమవుతుంది. ఇంతటి గొప్ప ఉపయోగాలు ఉన్న యోగను అందరూ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రపంచ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని బోడుప్పల్ పల్లవి మోడల్ స్కూల్ లో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఈషా ఫౌండేషన్ వారి సహాయ సహకారాలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముందుగా దీప ప్రజ్వలనంతో ప్రారంభించి, తదనంతరం కొన్ని యోగాకు సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పాఠశాలలోని యాజమాన్యం వారు, విద్యార్థులు, ఉపాధ్యాయులంద రూ కలిసి ఈషా ఫౌండేషన్ వారి సూచనల మేరకు యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ తనూజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి యోగా చేయటం వల్ల పొందే లాభాలను తెలియజేశారు. దీనివల్ల మానసిక, శారీరక ప్రశాంతతను పొందవచ్చునని తెలియజేశారు. 21 రోజులపాటు ప్రతిరోజు పాఠశాల ప్రారంభించే ముందు మెడిటేషన్, యోగాతో ప్రారంభించనున్నట్లు తెలియజేశారు. ఈ విధంగా విద్యార్థులందరూ యోగాను అలవాటు చేసుకుంటారని ఆశిస్తున్నట్టుగా తెలిపారు.

# ముగిసిన టియుడబ్ల్యూజె రాష్ట్ర మహాసభలు

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఖమ్మంకు చెందిన రాం నారాయణ
- కార్యవర్గ సభ్యునిగా మాటేటి వేణుగోపాల్

**ఖమ్మం, జూన్ 21 (నిఘా న్యూస్):** తెలంగాణరాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర మూడవ మహాసభలు విజయవంతంగా ముగిశాయి. ఖమ్మంలో 18, 19, 20 తేదీలలో కామ్రేడ్ అమర్నాథ్ ప్రాంగణం ఉషా హరి కన్వెన్షన్ హాల్లో జరిగిన విషయం విధితమే. కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి, ఛత్తీస్ గఢ్, మహారాష్ట్ర, ఢిల్లీ తదితర 10 రాష్ట్రాల సౌహార్ధ ప్రతినిధులు, ఐజెయు ప్రతినిధులు, 83 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఈ మహాసభలకు హాజరయ్యారు. మహాసభలను పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించగా అతిథులుగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మీడియా అకాడమీ ఛైర్మన్, ఐజెయు అధ్యక్షులు కె. శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్ అధ్యక్షతన జరిగిన మహాసభల్లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అతిథులు హామీ ఇవ్వగా మహాసభ ఉద్యోగ భద్రత, కనీసవేతనం, జర్నలిస్టుల సంక్షేమం, అక్రిడేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు తదితర అంశాలు చర్చించి హక్కులు, సంక్షేమ సాధనకు మహాసభల్లో కార్యాచరణ రూపొందించారు. కార్యదర్శి విరహత్ అలీ ప్రవేశపెట్టిన కార్యదర్శి నివేదికపై విస్తృత స్థాయిలో చర్చ జరిగింది. వివిధ జిల్లాల ప్రతినిధులు చర్చలో పాల్గొని తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. సంఘం బలోపేతం, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమ సాధనే లక్ష్యంగా మహాసభలలో కార్యాచరణ రూపొందించారు. ఖమ్మంజిల్లా కమిటీ ఈ మహాసభలకు విస్తృత ఏర్పాట్లు చేసింది. ఎటువంటి లోటుపాట్లు లేకుండా మహాసభలను విజయవంతంగా నిర్వహించింది. నెల రోజుల పాటు 70 మంది జర్నలిస్టులు ఆహర్నిశలు కష్టపడి మహాసభలను విజయవంతం చేశారు. రాంనారాయణ నేతృత్వంలో అధ్యక్షులుగా కూరపాటి ప్రదీప్ కుమార్, కార్యదర్శిగా వనం వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ఏనుగు వెంకటేశ్వరరావు మరో 36 మందితో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు. మొత్తం ఎనిమిది సబ్ కమిటీలను ఏర్పాటు చేసి ఒక్కో కమిటీలో బదారుగురు సభ్యులు ఈ మహాసభల విజయవంతానికి కృషి చేశారు. జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఖమ్మం నియోజక వర్గ యూనియన్, టియుడబ్ల్యూజె వైరా యూనిట్లు మహాసభలకు పూర్తి స్థాయిలో సహకరించాయి. ఐజెయు అధ్యక్షులు, మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో రాష్ట్ర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలోనే సంఘం నియను నిబంధనల ప్రకారం రాష్ట్ర అధ్యక్షునిగా కె.విరహత్ అలీ ఎన్నిక కాగా మహాసభల్లో చివరి రోజు గురువారం ప్రధాన కార్యదర్శితో పాటు ముగ్గురు ఉపాధ్యక్షులు, ముగ్గురు కార్యదర్శులు, కోశాధికారి తో పాటు 18 మంది సభ్యులతో నూతన



కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఖమ్మంకు తొలిసారి టియుడబ్ల్యూజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఖమ్మంకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ కె. రాంనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.122 రాంనారాయణ సుదీర్ఘ కాలం యూనియన్కు దన్నుగా నిలిచారు. గతంలో యూనియన్ జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పని చేశారు. యూనియన్ సంక్లిష్ట స్థితిలో ఉన్న ప్రతిసారి దన్నుగా నిలవడమే గాక యూనియన్ బలోపేతానికి కృషి చేశారు. 1952లో ఏర్పడిన అప్పటి ఏపియుడబ్ల్యూజె ఆ తర్వాత రాష్ట్ర సాధన అనంతరం ఏర్పడిన టియుడబ్ల్యూజె లో ఖమ్మంజిల్లాకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి దక్కడం ఇదే తొలిసారి. ఆయన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల నేతలు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు ఆయనకు అభినందనలు తెలిపారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఖమ్మంకు చెందిన మాటేటి వేణుగోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వేణుగోపాల్ మూడు దశాబ్దాలుగా యూనియన్లో వివిధ హెూదాలలో పని చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎలక్ట్రానిక్ మీడియా బాధ్యునిగా పని చేసిన వేణు గోపాల్ గత కొంత కాలంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పని చేస్తున్నారు. ఆయన ఎన్నిక పట్ల పలువురు అభినందించారు. వేణు మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు.

## హిందూ దేవాలయాలపై దాడులు

# ఆందోళనకరం

**ద్వంసమైన సీతారాముల విగ్రహాలను పరిశీలించిన ఎమ్మెల్యే రాజాసింగ్**

**మేడ్చల్, జూన్ 21(నిఘా న్యూస్):**



మేడ్చల్ మండలంలోని డబ్బిల్ పురా గ్రామంలో శ్రీ సీతారాముల ఆలయంలో ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు విగ్రహాలను ధ్వంసం చేశారని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండించి రాష్ట్ర ప్రభుత్వం హిందూ దేవాలయాలపై నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించకుండా జరుగుతున్న దాడులను అరికట్టాలని పోలీస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,సీనియర్ నాయకులు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కొంపల్లి మోహన్ రెడ్డి, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు. కలిసి ఆలయాన్ని సందర్శించారు. కాగా దోపిడి దొంగల దాడిలో గాయపడ్డ నగల దుకాణం యజమానిని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పరామర్శించారు. ఈ సందర్భంగా రాజాసింగ్ దోపిడీ జరిగిన నగల దుకాణాన్ని పరిశీలించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. దాడికి పాల్పడ్డ వారిని గుర్తించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

# యోగాతోనే ఆరోగ్య భారతం



- ప్రపంచానికి భారతదేశం అందించిన అపురూప సంపద యోగా
- విశ్రాంత కలెక్టర్ నంది వెలుగు ముక్తేశ్వర రావు

**కర్నూలు, జూన్ 21 (నిఘా న్యూస్):** ప్రపంచంలో అత్యంత విలువైనది ఆరోగ్యమని, అటువంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే యోగకు మించిన మార్గం మరొకటి లేదని, తిరుమల తిరుపతి దేవస్థానములు పూర్వ సంయుక్త కార్యనిర్వహణాధికారి, విశ్రాంత నల్లగొండ జిల్లా కలెక్టర్ నంది వెలుగు ముక్తేశ్వర రావు అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండస్ పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన సామూహిక యోగా కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులకు అనేక దృష్టాంతాలను వివరించి, గొప్ప లక్ష్య సాధకులు కావాలని ఉద్బోధించారు. విద్యార్థులు చేసిన అనేక యోగ భంగిమలు సంభ్రమాశ్చర్యాలను కలిగించాయి. విద్యార్థులలో సృజనాత్మకతను పెంచుటకు పాఠశాల చేస్తున్న కృషిని కొనియాడారు. కార్యక్రమానికి విద్యాసంస్థల అధినేత కె.వి.రాజశేఖర్ అధ్యక్షత వహించగా, కార్యక్రమంలో గాయినీ రాజశేఖర్, సిఇఒ విల్సన్ అగస్టన్, ప్రధానోపాధ్యాయిని మీనాక్షి విల్సన్, ప్రిన్సిపల్ శ్రీనివాసులు రెడ్డి, కో-ఆర్డినేటర్స్ రమణ, వేణుగోపాల్ రెడ్డి, యోగా మాష్టరు బి.శ్రీనివాసులు, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డితో పాటు పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం ప్రారంభం



- రెండు కోట్లతో నిర్మించనున్న గద్దర్ ఆడిటోరియానికి శంకుస్థాపన
- ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**పటాన్‌చేరు, జూన్ 21(నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాల అమలుకు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం పటాన్చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావులతో కలిసి రూ.8.40 కోట్లతో నిర్మించిన తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం భవనానికి ప్రారంభత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నారు. తెల్లాపూర్‌లో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను 15 రోజుల్లో ప్రారంభిస్తామన్నారు.

చెరువులో కుంటలు కాలువలు తెలంగాణ బలం అన్నారు. వాటి ఆక్రమణకు గురి కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. చెరువులు కుంటలు కాపాడుకోక పోతే పకృతి ప్రకృతి వైపరీత్యాలు కు దారితీస్తుందని తెలిపారు. చెరువుల కుంటలు ఆక్రమణకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో ఈదుల నాగులపల్లి సర్వీస్ రోడ్డు ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. తెల్లాపూర్‌లో రూ రెండు కోట్లతో నిర్మించనున్న గద్దర్ మల్టీపర్పస్ ఆడిటోరియం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మంజు శ్రీ జయపాల్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ చంద్రశేఖర్ ,మున్సిపల్ చైర్ పర్సన్ లలిత సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములుగౌడ్, మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



### సంవత్సరపు సుదీర్ఘమైన రోజు పేరుతో సెమినార్

**హాజరైన ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఎన్.రఘునందన్ కుమార్**

**హైదరాబాద్,జూన్21(నిఘా న్యూస్):** ఆక్స్ ఫర్డ్ గ్రామర్ స్కూల్ లో విద్యార్థుల కోసం 'సంవత్సరపు సుదీర్ఘమైన రోజు' పేరుతో సెమినార్‌ను నిర్వహించినట్లు స్కూల్ కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్ తెలిపారు. ఎస్ఎస్‌సి, సిబిఎస్ఇ ఉపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు పాల్గొన్న ఈ సెమినార్ లో విశిష్ట అతిథిగా ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఎన్.రఘునందన్ కుమార్ పాల్గొని వేసవి కాలం ప్రాముఖ్యత, శాస్త్రీయ అంశాల గురించి వివేకవంతమైన ఉపన్యాసాన్ని అందించారు. కొత్త తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ నేతృత్వంలో రామోజు హర గోపాల్ ప్రత్యేక వర్చువల్ ఫీల్డ్ ట్రిప్ నిర్వహించారు. హైదరాబాద్ నుండి దాదాపు 200 కి.మీ దూరంలో ఉన్న నారాయణ పేట జిల్లాలోని ముడుమల్ మెగాలిథిక్ మెన్హిర్స్ సైట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విద్యార్థులతో కనెక్ట్ అయ్యి చరిత్రకారుల బృందంతో కలిసి సైట్ నుండి తన అనుభవాలు పంచుకున్నట్లు తెలిపారు. ఈ వర్చువల్ ఫీల్డ్ ట్రిప్ విద్యార్థులు ముడుమల్ మెగాలిథిక్ మెన్హిర్స్ సైట్‌ను వాస్తవంగా అన్వేషించడానికి వీలు కల్పించిందన్నారు.

# జూరాల కాలువ పూడ్చివేతపై పోలీసులకు ఫిర్యాదు



పెబ్బేరుద, జూన్ 21 (నిఘా న్యూస్): పెబ్బేరు మండలం సూగూరు గ్రామం రామేశ్వరాపురం శివారులో ఉన్న జూరాల కాల్వను పూడ్చివేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని జూరాల అధికారులు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. రామేశ్వరాపురం శివారులో జూరాల కాల్వ డిస్ట్రిబ్యూటరీ నెం 20 వద్ద ఎండీ.అరీపుద్దీన్ అలియాస్ ముజాకర్ అనే రైతు పొలంలో 6.650 కి.మీ వద్ద ఫీడర్ ఛానల్ ( పిల్ల కాల్వ) 20 ఏళ్లుగా ఉంది. ఈ కాల్వ ద్వారా సుమారు 70 ఎకరాలకు సాగునీరు అందుతోంది. కాని రైతు ఎండీ.అరీపుద్దీన్ తన పొలంలో మామిడి తోట ను నాటుకోవడంతో తన పొలం గుండా వెళ్తున్న జూరాల కాల్వ వల్ల మామిడి మొక్కలు దెబ్బతింటాయని గత సంవత్సరం ఫీడర్ ఛానల్ కాల్వ ను పూడ్చి వేశాడు. ఆయకట్టు రైతులు సాగునీరు లేక తమ పంటలు ఎండిపోతుండడంతో జూరాల అధికారుకు ఫిర్యాదు చేశారు. దీంతో జూరాల డీఈఈ భావన, ఏఈ మతీన్, వర్క్ ఇన్స్ స్పెక్టర్ వెంకట్ రెడ్డి లు కాల్వ పూడ్చిన దగ్గరికి వచ్చి కాల్వ ఇవ్వాల్సిందేనని చెప్పారు. అనంతరం రైతులు తమ స్వంత ఖర్చులు పెట్టుకొని జేసీబీ తో పూడ్చిన కాల్వను తిరిగి తీయించుకున్నారు. మరోసారి ఈ ఏడాది మళ్లీ జూరాల కాల్వను పూడ్చి వేస్తానని ఎండీ. అరీపుద్దీన్ రైతులను బెదిరించడంతో ఇటీవల మళ్లీ ఆయకట్టు రైతులు జూరాల అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో జూరాల ఎస్ఈ సత్యశీలా రెడ్డి ఆయకట్టు రైతులతో పాటు ఎండీ.అరీపుద్దీన్ ను జూరాల కార్యాలయానికి పిలిపించి మాట్లాడారు. రైతులకు ఇబ్బంది పెట్టవద్దని తన పొలంలో ఉన్న జూరాల కాల్వను పూడ్చి వేసే అధికారం లేదని నచ్చజెప్పారు. కాని జూరాల అధికారుల మాటలను లెక్క చేయకుండా తన పొలం లో ఉన్న జూరాల కాల్వను మరోసారి పూడ్చి వేశాడు. దీంతో ప్రస్తుతం పంటల సాగు సమయంలో తోటి రైతులను గత రెండేళ్లుగా ఇబ్బందులు పెడుతూ ప్రభుత్వ రూల్స్ కు విరుద్ధంగా జూరాల కాల్వ పూడ్చివేయడంపై జూరాల అధికారులు సీరియస్ అయ్యారు. ఈ మేరకు శుక్రవారం పెబ్బేరు తహసీల్దార్, పెబ్బేరు ఎస్ ఐ లకు కాల్వను పూడ్చిన రైతు ఎండీ.అరీపుద్దీన్ పై చర్యలు తీసుకోవాలని రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

## జయశంకర్ కు టీఎన్జీవోల నివాళులు



**హైదరాబాద్, జూన్ 21 (నిఘా న్యూస్):** టీఎన్జీఎస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో నూతన కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుడు సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 13వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు. 1952లో నాన్ ముల్కీ గో బ్యాక్, ఇడ్లీ సాంబార్ గో బ్యాక్ ఉద్యమంతో తెలంగాణ రాష్ట్ర హోదా కోసం ఉద్యమ ప్రయత్నాలు చేయడం మొదలు పెట్టిన ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ అని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.విక్రమ్ కుమార్, సభ్యులు కే.ఆర్. రాజ్ కుమార్, ఉమర్ ఖాన్, శ్రీధర నాయుడు, గీత, సుజాత,మొహమ్మద్ వహీద్ ఇతర యూనిట్ అధ్యక్షులు,కార్యదర్శులు, మిత్రులు పాల్గొన్నారు.

## కిషన్ రెడ్డి ఇంటి ముట్టడికి కాంగ్రెస్ యత్నం

**యువజన కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్ట్ చేసిన పోలీసులు**




**కాచిగూడ, జూన్ 21 (నిఘా న్యూస్):** నీట్ అవకతవకలపై జరుగుతున్న నిరసనలో భాగంగా శుక్రవారం గ్రేటర్ హైదరాబాద్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మోతె రోహిత్ ఆధ్వర్యంలో కార్యకర్తలు బర్కత్ పురలోని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటి ముట్టడికి యత్నిస్తు విన్నూత్న నిరసన తెలిపారు. పరీక్షల్లో జరిగిన అవకతవకలకు నిరసనగా బర్కత్‌పురా చౌరస్తా నుంచి కిషన్ రెడ్డి ఇంటి వరకు కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని,నీట్ పరీక్షను రద్దు చేసి మరల నిర్వహించాలని ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి ఇంటి ముట్టడి నేపథ్యంలో హైదరాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత రోహిత్ తో నాయకులు కార్యకర్తలను, పోలీసులు అరెస్టు చేసే స్టేషన్ కు తరలించారు.

## హయత్ నగర్ కోర్టులో సమస్యల తిష్ట

**సమస్యలకు త్వరలో మోక్షం : న్యాయమూర్తి షాంకోశి**



**హయత్‌నగర్, జూన్ 21 (నిఘా న్యూస్):** హయత్ నగర్ కోర్ట్ భవనంలో మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని హై కోర్టు జడ్జి షామ్ కోశి హామీ ఇచ్చారని హయత్ బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు బిక్షపతి గౌడ్ సంతోష్ కుమార్ గౌడ్ తెలిపారు. తమ కోర్టు భవనంలోని మౌలిక వసతుల కల్పన న్యాయార్థిత కక్షిదారుల సమస్యలను జడ్జి షామ్ కోశిని శుక్రవారం కలిసి వివరించామని వారు తెలిపారు. తెలంగాణ బార్ అసోసియేషన్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు సునీల్ గౌడ్ మోడెమ్ బాలకృష్ణతో కలిసి సమస్యలను వివరించామని చెప్పారు. త్వరలో హయత్ నగర్ కోర్టును సందర్శించగలనని రంగా రెడ్డి కోర్టు పోర్ట్ పోలియో జడ్జి హామీ నిచ్చారని వారు వివరించారు. జడ్జిని కలిసిన వారిలో బార్ కౌన్సిల్ అసోసియోషన్ కమిటీ సభ్యులు ఉన్నారు.

## హిందువులను

# రెచ్చగొడుతున్న బిజెపి

- బిజెపి సెంటి మెంట్ రాజకీయాలు మానుకోవాలి
- యువతకు ఉద్యోగాల కల్పన పై దృష్టి పెట్టాలి
- ఐటీఐఆర్ యుపిఎ కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసింది మోడీ సర్కారు ఐటిఐఆర్ రద్దు చేసింది
- రద్దు చేసిన ఐటీఐఆర్ ని తెప్పించాల్సిన బాధ్యత కిషన్ రెడ్డిదే



**సంగారెడ్డి, జూన్ 21(నిఘా న్యూస్):** బిజెపి కేంద్ర ప్రభుత్వం మంత్రులు హిందూవుల సెంటిమెంట్ రాజకీయాలు మానుకొని యువత కు ఉద్యోగాల కల్పన పై దృష్టి పెట్టాలని టి పీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీ భవన్ లో మీడియాతో మతలద్దుతూ ప్రజలను రెచ్చగొట్టడం కాదు దేశంలో నిరుద్యోగం పెరిగి పోతున్నారని యువతను ఉద్యోగాల వైపు మళ్ళించలేని అసమర్థ ప్రభుత్వంగా ఉండరాదని పేర్కొన్నారు. ఇతర పార్టీల నేతలు చేరికలఅంశం సీఎం పరిధిలోనిదని తెలిపారు.

నా పరిధికి మించి స్పందించనన్నారు. అప్పటి యుపిఎ ఐటీఐఆర్ ప్రభుత్వం మంజూరు చేసిందనిమోడీ సర్కారు రద్దు చేయడం దురదృష్టకారమని పేర్కొన్నారు. తెలంగాణ యువతకకి ఉద్యోగాలు ఇవ్వాలని మా ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. కానీ ఇన్నాళ్లు అధికారంలో ఉన్న బీజేపీ మంత్రులు కనీసం పట్టించుకోవడం లేదన్నారు. ఐ టి ఐ ఆర్ రద్దు కాకుండా అడ్డుకోలేక పోయారు నేటి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి సంజయ్ లన్నారు. ఎన్డీయే సర్కార్ ఐటీఐఆర్ రద్దు చేస్తే చర్చ లేకుండా పోయిందని తెలిపారు.హిందువులను రెచ్చగొట్టి ప్రసంగాలు తప్పితే. ఉద్యోగాల కల్పించే చర్చలేదన్నారు.

యువత కూడా.. ఉద్యోగాలు ఇవ్వలేదనే దానిమీద కంటే రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ఆకర్షితులు అవుతున్నారని పేర్కొన్నారు. బీజేపీ నేతలు గుడికి వెళ్లి దీపం కూడా పెట్టరు కానీ గుళ్లు గోపురాలు చుట్టే రాజకీయం తిప్పుటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఐ టి ఐ ఆర్ సాధనతో15 లక్షల ఉద్యోగావకాశాలు రాకుండా పోయయని పేర్కొన్నారు. లక్షల కుటుంబాలు ఉద్యోగాలకు దూరం అయ్యాయని పేర్కొన్నారు.జెండాలు పట్టుకుని జై శ్రీరామ్ అంటారు కానీ యువత బతకాడానికి అక్కరకు వచ్చే ఐ టి ఐ ఆర్ గురించి మాత్రం యువత పట్టించు కోవడం లేదనీ పేర్కొన్నారు. హైదరాబాద్ గడ్డ ఐ టి ఐ ఆర్ స్థాపన అనువైన ప్రాంతం అనే సోనియాగాంధీ మంజూరు చేశారన్నారు. కేంద్రమంత్రిలు కిశాన్ రెడ్డి సంజయ్ లు ఐ టి ఐ ఆర్ తక్షణమే మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు.బండి సంజయ్ హైదరాబాద్ గడ్డ మీద అడుగుపెట్టగానే ఐటీఐఆర్ తెస్తా అని అంటే బాగుండేది. భాగ్యలక్ష్మి అమ్మవారిని బంగారు దేవాలయం చేస్తా అంట్టున్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక ఆకలితో ఉన్న వాళ్లకు ఉపాధి కల్పించాలని హితవు పలికారు. బిజెపి సెంటిమెంట్‌తో రెచ్చగొట్టడం మానుకోలన్నారు. శాసన సభ వ్యవహారాల్లో నేను జోక్యం చేసుకొనన్నారు. నాలో ఎన్ని ఆలోచనలు ఉన్నా.. మౌనంగా నే ఉంటానన్నారు. బిజెపి ప్రభుత్వం యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ఉద్దేశంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీట్ ఓపెన్ చేస్తానని బెదిరించి డబ్బులు డిమాండ్

**లక్ష రూపాయల లంచం తీసుకుంటుండగా సూరారం సిఐను పట్టుకున్న ఏసీబీ**



**హైదరాబాద్, జూన్ 21(నిఘా న్యూస్):** భూ వివాదంలో ఓ వ్యక్తి నుంచి లక్ష రూపాయల లంచం తీసుకుంటున్న సూరారం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆకుల వెంకటేశంను అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఎసిబి డిఎస్పి ఆనంద్ కథనం ప్రకారం వివరాలి ఇలా ఉన్నాయి. కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారాం కు చెందిన రత్నకరం సాయి రాజు స్థానికంగా ఉన్న ఒక ల్యాండ్ ను డెవలప్ చేస్తున్నాడు. అయితే ల్యాండ్ యజమానికి సాయి రాజుకు మధ్య భూ వివాదం చోటుచేసుకొని విషయం కాస్త సూరారం పోలీస్ స్టేషన్ వరకు వెళ్లింది. ఈ కేసులో జోక్యం చేసుకున్న సీఐ ఆకుల వెంకటేశం భూవివాదంలో నీపై రౌడీషీట్ ఓపెన్ చేస్తానని సాయి రాజును బెదిరించి రూ. రెండు లక్షలు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు సాయిరాజు సీఐ కి రెండు లక్షలు ఇచ్చి సెటిల్మెంట్ చేసుకున్నారు. అయితే తిరిగి నీవు ల్యాండ్ డెవలప్మెంట్ చేయాలంటే ఐదు లక్షలు ఇవ్వాలంటూ సీఐ సాయి రాజును బెదిరించసాగాడు. దీంతో బాధితుడు ఏసిబి అధికారులను ఆశ్రయించాడు. శుక్రవారం సీఐ వెంకటేశం బాధితుడు సాయి రాజు వద్ద నుండి లక్ష రూపాయలు తీసుకుంటుండగా అక్కడే కాపు కాసి ఉన్న ఏసీబీ అధికారులు ఆయనను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. నిందితుడి పై కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు కోర్టుకు రిమాండ్ చేశారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com